అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 263 | 04-11-2025 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

# చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- ఆర్టీసి బస్సును ఢీకొన్న కంకర టిప్పర్
- ప్రమాదంలో 20 మంది మృతి
- పలువురికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రులు ఆస్పత్రికి తరలింపు
- మృతుల సంఖ్యు పెరిగే అవకాశం







రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 20 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రంగా గాయడ్డారు. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ప్రమాద సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది.



చేవెళ్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఘటనపై దిగ్భ్రాంతి చెందారు. అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని రేవంత్ రెడ్డి తెలిపారు. బస్సు ప్రమాదంలో గాయపడిన వారందరినీ వెంటనే హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్య చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని డీజీపీలను సీఎం ఆదేశించారు.

2 లో..



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న ఘోర ప్రమాదంలో 20 మంది దుర్మరణం పాలైన ఘటనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు గాయపడిన ప్రయాణికులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## పత్తి కొనుగోళ్లలతో సిసిఐ నిబంధనలు మార్చాలి

2

కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరావు లేఖ

## బస్సు ప్రమాదంలో పోస్ట్‌మార్టమ్ పూర్తి

### బంధువులకు శవాలు అప్పగింత

రంగారెడ్డి, అక్షరకలం ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం ఘటనలో మృతులకు శవపరీక్ష పూర్తి చేసి బందువులకు అప్పగించారు. ఈ ఘటనలో ఆర్టీసీ బస్సు, టిప్పర్ డ్రైవర్లతో పాటు 19 మంది మృతిచెందగా.. 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ఖానాపూర్ గేట్ దగ్గర ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొనడంతోనే ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించారు. మృతుల్లో ఎక్కువగా తాండూరు వాసులు ఉన్నారు. అయితే, చేవెళ్ల ప్రభుత్వాస్పత్రిలో 18 మంది మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి అయింది. తాండూరు, వికారాబాద్, గాంధీ, ఉస్మానియా వైద్యులు మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాలు అప్పగించారు. మృతదేహాలని వారి స్వస్థలాలకి పంపించారు. నాగమణి మృతదేహం కర్ణాటకలోని భానూర్‌కు తరలించారు. అనూష, సాయిప్రియ, నందిని, నజీర్ అహ్మద్, తాండూరుకు పంపించారు.

## రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్‌బిసి పడావు

- పదేళ్లలో పనులు చేయలేకపోయిన కెసిఆర్
- కమిషన్లు రావనే ప్రాజెక్టుపై అశ్రద్ధ
- ఇప్పుడేమో హరీష్ రావు అవాకులు చవాకులు
- ఎట్టి పరిస్థితుల్లోనూ టన్నెల్ పనులు పూర్తి చేస్తాం
- టన్నెల్ నిర్మాణ పనులపై సిఎం రేవంత్ పరిశీలన

వివరాలు 2లో..





రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ హయాంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు ను పక్కకు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పులు చేసి.. అప్పులు చేసి దోపిడీ చేశారనే కారణంతోనే ప్రజలు బీఆర్ఎస్‌ని పక్కన బెట్టారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ నేతలని క్షమించరని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ని తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

2 లో..



## దయనీయంగా పత్తి రైతుల పరిస్థితి

- తేమ పేరుతో మోసం చేస్తున్నారు
- జిల్లా పర్యటనలో కవిత విమర్శలు

రాష్ట్రంలో పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని.. తేమ పేరిట రైతులను మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. వేరే దిక్కు లేక రైతులు ప్రైవేటుకు అమ్ముకుంటున్నారని చెప్పారు.

## రాష్ట్రపతి, ప్రధాని మోడీ సంతాపం

### మృతుల కుటుంబాలకు 2లక్షల సాయం ప్రకటన

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణలోని చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రధాని తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో 19 మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.



2 లో..

## చేవెళ్ల ప్రమాదంలో ఇరుకు రోడ్డు కూడా ఓ కారణం

అతివేగం కూడా ప్రమాదాలకు కారణం అవుతోంది

స్పీడ్ కంట్రోల్ అమలుపై దృష్టి సారించాలి

అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం

# పత్తి కొనుగోళ్లలతో సిసిఐ నిబంధనలు మార్చాలి

## కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరావు లేఖ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

పత్తి కొనుగోళ్లలో సీసీఐ విధించిన నిబంధనలు మార్చాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రాన్ని కోరారు. ఎకరాకు 7 క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేయాలన్న సీసీఐ కొత్త నిబంధన నేపథ్యంలో కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్, సీసీఐ సీఎండీ లలిత్‌కుమార్ గుప్తాకు లేఖ రాశారు. సాధారణంగా ఇప్పటి వరకు ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేస్తుండగా.. ఎకరాకు 11.74 క్వింటాళ్ల వరకు పత్తి దిగుబడులు ఉన్నట్లు జిల్లా కలెక్టర్ల నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ఇచ్చిందని ఆ లేఖలో ప్రస్తావించారు. ఈ ఏడాది అధిక వర్షాల వల్ల పత్తి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో సీసీఐ తీసుకొచ్చిన కొత్త నిబంధన పత్తి రైతులకు నష్టం చేసేలా ఉంది. తేమ శాతం విషయంలో 20శాతం వరకు ఉన్నా సరే పత్తి పంట సీసీఐ కొనుగోలు చేయాలి. కపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన లేకపోవడం వల్ల కూడా పత్తి రైతులకు ఇబ్బందులు తలెత్తాయి. రాష్ట్ర రైతాంగ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని 7 క్వింటాళ్ల నిబంధన ఎత్తి వేసి పాత పద్ధతిలో పత్తి కొనుగోళ్లు చేయాలి. జిన్నింగ్ మిల్లర్ల సమస్యలను కూడా వెంటనే పరిష్కరించాలని మంత్రి తుమ్మల కేంద్రానికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# దయనీయంగా పత్తి రైతుల పరిస్థితి

## తేమ పేరుతో మోసం చేస్తున్నారు

## జిల్లా పర్యటనలో కవిత విమర్శలు



ఆదిలాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రంలో పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని.. తేమ పేరిట రైతులను మోసం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. వేరే దిక్కు లేక రైతులు ప్రైవేటుకు అమ్ముకుంటున్నారని చెప్పారు. తెలంగాణ జాగృతిబాటలో భాగంగా ఆమె జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..ఇక్కడ బీజేపీ ఎమ్మెల్యే, ఎంపీలు ఉండి కూడా రైతులకు ప్రయోజనం లేకుండా పోయిందని ఫైర్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ప్రచారం ఆపేసి రైతుల సమస్యలపై దృష్టి సారించాలన్నారు. తేమతో సంబంధం లేకుండా గిట్టుబాటు ధరకు సీసీఐ పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కవిత జాగృతి జనం బాట కార్యక్రమం ఆదిలాబాద్‌కు చేరుకుంది. షెడ్యూల్ ప్రకారం ఇవాళ ఆమె ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటించారు. ఈ మేరకు కవితకు సంప్రదాయ వాయిద్యాలు, గుస్సాడీ నృత్యాలతో ఆదివాసీలు, తెలంగాణ జాగృతి నాయకులు ఘన స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలో ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె ఆదివాసీల, రైతుల సమస్యలపై మాట్లాడారు.

# చేవెళ్ల ప్రమాదంలో ఇరుకు రోడ్డు కూడా ఓ కారణం

## అతివేగం కూడా ప్రమాదాలకు కారణం అవుతోంది

## స్పీడ్ కంట్రోల్ అమలుపై దృష్టి సారించాలి

## అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

చేవెళ్ల వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో రెండు వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉన్నప్పటికీ.. ఇరుకు రోడ్డు, డివైడర్ లేకపోవడం ప్రమాదానికి ఒక కారణంగా తోస్తున్నదని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రమాద. తీవ్రత కూడా అధికంగా ఉందన్నారు. అలాగే వాహనాల స్పీడ్ లాక్ ఎంతవరకు అమలవుతుందో చూడాలని అధికారులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో బస్సు దుర్ఘటన నేపథ్యంలో తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.



వరుస ప్రమాదాలు, నివారణా చర్యలపై జూమ్ వేదికగా నిర్వహించిన ఈ కీలక భేటీలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణాశాఖ కమిషనర్ ఇలంబర్తి , జేటీసీలు, డీటీసీలు, ఇతర రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే ట్రిపుల్ పెనాల్టీ వేయాలి. రవాణాశాఖ అధికారులు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీరియస్‌గా, క్రియాశీలంగా ఉండాలి. లారీలు ఇసుక, దస్టును తరలిస్తే.. టార్పాలిన్లు కప్పి ఉంచాలి. రైతులు ధాన్యం తరలింపు వాహనాలపై వేధింపులకు పాల్పడొద్దు. వాణిజ్య, సరుకు రవాణా, ప్రయాణికుల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. ఘటన జరిగినప్పుడే దాడులు చేయడం కాదు.. నిరంతరం కార్యాచరణ ప్రణాళిక ఉండేలా కఠినంగా వ్యవహరించాలి. రవాణాశాఖ పట్ల ప్రజలు, ప్రభుత్వంలో గౌరవం పెంపొందించేలా ఉద్యోగులు పనిచేయాలి. సమర్థంగా పనిచేయండి.. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ప్రతి జిల్లాలో కఠినంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను నియంత్రించవచ్చు. డీటీసీ, ఆర్టీవోలు ఇతర రవాణా శాఖ అధికారులు ఒక్కో జిల్లాలో మూడు బృందాలుగా ఏర్పాటు చేసుకొని నిరంతరం పర్యవేక్షించాలి. నిబంధనలు పాటించని స్లీపర్ బస్సులు, అందులో కార్గో సరుకులు తరలిస్తే కఠినంగా వ్యవహరించండి. స్కూల్ బస్ ఫిట్‌నెస్, హైర్ బస్ ఫిట్‌నెస్, ట్రక్కులు, టిప్పర్‌లు, లారీలు.. వాటి ఫిట్‌నెస్ పర్మిట్‌లపై యాక్షన్ ఎ÷–లాన్ సిద్ధం చేయాలి. రాబోయే రోడ్డు భద్రతా మాసంలో మరింత అవగాహన కల్పించాలని ఆదేశించారు.



# చేవెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## ఆర్టీసి బస్సును ఢీకొన్న కంకర టిప్పర్

## ప్రమాదంలో 20 మంది మృతి

## పులువురికి తీవ్ర గాయాలు

## క్షతగాత్రులు ఆస్పత్రికి తరలింపు

## మృతుల సంఖ్య పెరిగే అవకాశం

రంగారెడ్డి, అక్షరకలం ప్రతినిధి

రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 20 మంది మృతి చెందగా.. 20 మంది తీవ్రంగా గాయడ్డారు. బస్సుపై కంకర లోడు పడిపోవడంతో పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉన్నారు. ప్రమాద సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీసారు. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. 14 మృతదేహాలకు చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం పూర్తయినట్లు మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. టీఎస్ 34 టీఏ 6354 నంబరు గల ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. తాండూరులో ఉదయం 4.40 గంటలకు బస్సు బయల్దేరింది. అక్కడ 30 మందికి పైగా ఉద్యోగులు, కళాశాలలకు వెళ్లే ఉద్యోగులు ఎక్కారు. మొత్తంపై బస్సులో సుమారు 72 మంది ప్రయాణికులు ఉన్నారు. విద్యార్థులు హైదరాబాద్‌లోని పలు కళాశాలల్లో చదువుతున్నట్లు సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ఇళ్లకు వెళ్లి.. తిరిగి నగరానికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్–బీజాపూర్ హైవేపై భారీగా ట్రాఫిక్‌జామ్ అయింది. ఈ ఘటనతో చేవెళ్ల–వికారాబాద్ మార్గంలో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఘటనాస్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను పోలీసులు రక్షించారు. కండక్టర్‌కు గాయాలు కావడంతో ఆమెను ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొనడంతో బస్సులోకి టిప్పర్ దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంజరిగినప్పుడు బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగటంతో సీట్లలోనే వీరు ఇరుక్కుపోయారు. టిప్పర్ లోని కంకర బస్సులో పడడంతో ముందు వరుసలో ఉన్న 5 సీట్లు డ్యామేజ్ అయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా ఇప్పటికే ఈ ప్రమాదంలో బస్సులో ఇరుక్కుపోయి.. గాయపడిన 15 మందిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గురైన బస్సు తాండూరు నుండి హైదరాబాద్ వెళ్తుండగా చేవెళ్ల మండలం



మిర్జాగూడ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో చేవెళ్ల–వికారాబాద్ మార్గంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఇటీవల జరిగిన కర్నూల్ బస్సు ప్రమాదంలో 19 మంది సజీవ దహనం అయిన ఘటన మరువకముందే.. ఈ ఘటన జరగడం రాష్ట్రంలో విషాదాన్ని నింపింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద దృశ్యాలు పలు హృదయాలను కలిచివేస్తున్నాయి. వాహనాలు వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు.

# ప్రమాద ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి

## తక్షణ సహాయక చర్యలకు ఆదేశం

చేవెళ్ల మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఘటనపై దిగ్భ్రాంతి చెందారు. అధికారులు వెంటనే అక్కడికి చేరుకొని, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని రేవంత్ రెడ్డి తెలిపారు. బస్సు ప్రమాదంలో గాయపడిన వారందరినీ వెంటనే హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్య చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలని డీజీపీలను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అందుబాటులో ఉన్న మంత్రులు వెంటనే ప్రమాద సంఘటనకు చేరుకోవాలని పేర్కొన్నారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు సీఎం సూచించారు. ప్రమాదంపై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చేవెళ్ళలో జరిగిన రోడ్డు ప్రమాదంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డవారికి తగిన వైద్య చికిత్సలు చేయాలని సూచించారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మృతులకు మహేష్ కుమార్ గౌడ్ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# బస్సు ప్రమాద ఘటనపై కెసిఆర్ దిగ్భ్రాంతి

## సంతాపం ప్రకటించిన కెటిఆర్, కవిత

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మిర్జాగూడ దగ్గర ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న ఘోర ప్రమాదంలో 20 మంది దుర్మరణం పాలైన ఘటనపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు గాయపడిన ప్రయాణికులకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై కేటీఆర్ తీవ్ర దిగ్భ్రాం÷–రతి వ్యక్తం చేశారు. తాండూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీకొన్న ఈ దుర్ఘటనలో 20 మంది ప్రయాణికులు మృతి చెందడం, పలువురు తీవ్రంగా గాయపడటం పట్ల ఆయన సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సాయం అందించాలని, మృతుల కుటుంబాలను, గాయపడిన వారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చేవెళ్ల ఘోర రోడ్డు ప్రమాదంలో 20 మందికి పైగా మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాం÷–రతికి గురి చేసిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని తెలిపారు. ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులకు ప్రభుత్వం వెంటనే మెరుగైన వైద్యం అందించాలని.. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

# రాజకీయ దురుద్దేశంతోనే ఎస్‌ఎల్‌బిసి పడావు

## పదేళ్లలో పనులు చేయలేకపోయిన కెసిఆర్

## కమిషన్లు రావనే ప్రాజెక్టుపై అశ్రద్ధ

## ఇప్పుడేమో హరీష్ రావు అవాకులుచవాకులు

## ఎట్టి పరిస్థితుల్లోనూ టన్నెల్ పనులు పూర్తి చేస్తాం

## టన్నెల్ నిర్మాణపనులపై సిఎం రేవంత్ పరిశీలన

నాగర్‌కర్నూల్, అక్షరకలం ప్రతినిధి

రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ హయాంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు ను పక్కకు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పులు చేసి.. అప్పులు చేసి దోపిడీ చేశారనే కారణంతోనే ప్రజలు బీఆర్ఎస్‌ని పక్కన బెట్టారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ నేతలని క్షమించరని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ని తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్‌బీసీ విషయంలో తమ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్‌రావు చిల్లర మాటలు మానుకోవాలని హితవు పలికారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రాంతంపై సీఎం రేవంత్‌రెడ్డి జియో ఫిజికల్ సర్వే నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టు 1983లో మంజూరైందని, ఇప్పటికీ పూర్తికాకపోవడం బాధాకరమని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా మన్నేవారిపల్లెలో పర్యటించిన సీఎం.. హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న సర్వే హెలికాప్టర్, అధునాతన పరికరాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. టన్నెల్ బోర్ మిషన్‌తో పనులు చేయడం కష్టంగా మారిందని, పనులపై భారత రాష్ట్ర సమితి నాయకులు రాజకీయం చేయడం తగదని అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు టన్నెల్ పనుల అంచనా విలువ రూ.1,968 కోట్లు. రెండు దశాబ్దాలుగా సాగుతున్న టన్నెల్ పనుల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడేనాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయింది. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో మిగతా 10కి.మీ టన్నెల్ పూర్తి చేయలేదు. పెద్దగా కమిషన్లు రావని ఈ ప్రాజెక్టును పక్కకు పెట్టారు. ఏపీలో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ చూస్తూ ఊరుకున్నారు. రూ.2 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాలకు నీరు అందేది. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే దురుద్దేశంతో పట్టించుకోలేదు. కృష్ణా నది మీద చేపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు కేసీఆర్ ప్రభుత్వం రూ.1.86 లక్షల కోట్లు చెల్లించింది. ఆ మొత్తంలో కాళేశ్వరం కాంట్రాక్టర్లకే రూ.1.06 లక్షల కోట్లు చెల్లించారు. గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి పూర్తి చేసింది. తెలంగాణలో మాత్రం కేసీఆర్ ప్రభుత్వం కృష్ణానదిపై ప్రాజెక్టులు పూర్తి చేయలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లలో ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఆయా ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరం చెబుతోందని పేర్కొన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్లే ఆంధ్రప్రదేశ్‌కు అలుసైపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉండి ఉంటే టన్నెల్ పనులు ఎప్పుడో పూర్తయ్యేవని



చెప్పుకొచ్చారు. ఎస్ఎల్‌బీసీని గత కేసీఆర్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. కమిషన్లు రావని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఎస్ఎల్‌బీసీని పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 10 కిలోమీటర్లు కూడా టన్నెల్ పనులు పూర్తికాలేదని చెప్పుకొచ్చారు. టన్నెల్ పూర్తి చేస్తే కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కారణంతోనే గాలికొదిలేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 టీఎంసీల తరలింపు, 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 1983లో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు మంజూరైందని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎస్ఎల్‌బీసీ టన్నెల్–1, టన్నెల్–2 పనులను ప్రారంభించారని చెప్పుకొచ్చారు. రూ.1968 కోట్లతో టెండర్లు పిలిచారని గుర్తుచేశారు. ఈ దేశంలోనే తొలిసారిగా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌కు టన్నెల్ బోర్ మిషన్ని ఉపయోగించారని వివరించారు. 2014 వరకు కిలోమీటరు వరకు టన్నెల్ పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత కేసీఆర్ హయాంలోని పదేళ్లలో పది కిలోమీటర్ల వరకు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో గ్రావిటీ ద్వారా నల్గొండకు నీళ్లు తీసుకెళ్లాలను కుంటే అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచంలో 40 కిలోమీటర్ల టన్నెల్ ఎక్కడా లేదని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పూర్తయితే తెలంగాణకు ఆ రికార్డు దక్కుతుందని ఉద్ఘాటించారు. ఆనాడు రూ.2 వేల కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టు పూర్తయ్యేదని స్పష్టం చేశారు. ఇప్పుడు పెరిగిన అంచనాలతో రూ.4600 కోట్ల మేర ఖర్చవుతోందని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడమే కాదని.. కృష్ణా నదిపై ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ పదేళ్లలో రూ.1.86 లక్షల కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చారని ఫైర్ అయ్యారు. అందులో రూ.1.5 లక్షల కోట్లు కాళేశ్వరం కోసమే ఖర్చు చేశారని మండిపడ్డారు. కృష్ణాలో తెలంగాణ వాటాని మనం తీసుకోకపోవడం వల్ల ఆ నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకుపోతోందని చెప్పుకొచ్చారు. 299 టీఎంసీలు చాలని ఆనాడు హరీశ్‌రావు సంతకం పెట్టి వచ్చారని ధ్వజమెత్తారు. తెలంగాణ వాటా మనకు దక్కాల్సిందేనని ట్రిబ్యునల్‌లో ఈ విషయంపై తాము వాదనలు వినిపిస్తూ ఒక కొలిక్కి తీసుకొస్తున్నామని వివరించారు. ఇంత తక్కువ ఖర్చుతో 30 టీఎంసీల నీటిని తీసుకెళ్లే ప్రాజెక్టు దేశంలో ఎక్కడా లేదని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు పనులు మొదలు పెట్టామని తెలిపారు. అయితే, ఈ పనుల నేపథ్యంలో దురదృష్టవశాత్తూ 8 మంది కార్మికులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బాధ ఉన్నా.. ఆ కుటుంబాలను ఆదుకుని పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆర్మీలో ఉన్న పరిచయాలతో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముంపునకు గురవుతున్న మర్లపాడు, కేశ్యతండా, నక్కలగండి తండా ప్రజలను ఆదుకుని, డిసెంబర్ 31వ తేదీలోగా సమస్యలని పరిష్కరిస్తామని మాటిచ్చారు. ఇప్పుడు కాకపోతే ఈ ప్రాజెక్టును ఇంకెప్పుడూ పూర్తి చేసుకోలేమని చెప్పుకొచ్చారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా పరిష్కరించి ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేసుకోకపోతే నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల ప్రజలకు తీరని నష్టం కలుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# బార్క్ నకిలీ శాస్త్రవేత్తపై లోతైన విచారణ

## కీలక అంశాలు రాబట్టిన అధికారులు

## సమాచారాన్ని చేరవేసి బాగా సంపాదించిన దుడగుడు

**న్యూఢిల్లీ,**

ప్రస్తుతం దేశవ్యాప్తంగా కలకలం రేకెత్తిస్తున్న బార్క్ నకిలీ శాస్త్రవేత్త కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. బార్క్ శాస్త్రవేత్తనని చెప్పుకుంటున్న నిందితుడు అక్తర్ కుతుబుద్దీన్ హుస్సైన్‌ను ఇటీవల ముంబై పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. నిందితుడిది ఝార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్ అని పోలీసులు గుర్తించారు. అతడి సోదరుడు అదిల్‌ను ఢిల్లీలో అదుపులోకి తీసుకున్నారు. హుస్సైన్ సోదరులకు 1995 నుంచే అనుమానాస్పద రీతిలో వివిధ మార్గాల్లో నిధులు అందాయని ముంబై క్రైం బ్రాంచ్ పోలీసులు గుర్తించినట్టు తెలుస్తోంది. మొదట్లో లక్షల్లో చెల్లింపులు జరిగాయని, ఆ తరువాత ఇవి కోట్లకు చేరుకున్నాయని కూడా గుర్తించారు. భారత న్యూక్లియర్ వ్యవస్థలకు సంబంధించి సీక్రెట్ సమాచారం చేర వేసినందుకు నిందితులు ఈ డబ్బులు పుచ్చుకున్నట్టు అనుమానిస్తున్నారు. అక్తర్‌కు చెందిన ఓ ప్రైవేటు బ్యాంకు అకౌంట్‌లో అనేక అనుమానాస్పద లావాదేవీలు బయటపడ్డాయి. తానో సైంటిస్టు అని చెప్పుకున్నందుకు అతడిని 2004 దుబాయ్‌ను బహిష్కరించినట్టు కూడా వెలుగులోకి వచ్చింది. ఝార్ఖండ్‌లో తనకు తెలిసిన వారి ద్వారా ఆ సోదరులు పలు ఫేక్ ఐడీలను కూడా సమకూర్చుకున్నట్టు తెలిసింది. తమ పేరిట ఉన్న పలు బ్యాంకు అకౌంట్లను కూడా వారు క్లోజ్ చేసినట్టు దర్యాప్తులో తేలింది. ఇద్దరికీ ఐఎస్ఐతో లింకు ఉండొచ్చని కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితులిద్దరూ పాకిస్థాన్‌కు వెళ్లివచ్చినట్టు కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తన ఐడీలు మార్చుకుంటూ అక్తర్ సీక్రెట్ జీవితాన్ని గడుపుతున్నట్టు పోలీసులు గుర్తించారు. వీటి సాయంతోనే విదేశీ పర్యటనలు చేశాడని అనుమానిస్తున్నారు. అరెస్టు సమయంలో అతడి నుంచి స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్స్‌తో పాటు పాత బ్యాంకు అకౌంట్‌ల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. నిందితులకు ఏయే మార్గాల్లో నిధులు వస్తున్నాయో తెలుసుకునేందుకు విస్తృత స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

# అమెరికా అణ్వస్త్ర ప్రయోగాలు

## సమర్థించుకున్న అధ్యక్షుడు ట్రంప్

## పాక్ కూడా పరీక్షలు చేసిందంటూ వ్యాఖ్యలు



**వాషింగ్టన్,**

మూడు దశాబ్దాల విరామం తర్వాత అణ్వాయుధ పరీక్షలను తిరిగి ప్రారంభించి ప్రపంచానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త సవాల్ విసిరారు. ఈ నిర్ణయాన్ని సమర్థించుకున్న అగ్ర రాజ్యాధినేత తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయన్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొన్నారు. సీబీఎస్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ (ఆనీనిజీటె ఃుసబీపూ) ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలను నిర్వహిస్తున్నాయి. కానీ, వీటి గురించి ఆయా దేశాలు మాట్లాడట్లేదు. మేం అలా కాదు. ఏదైనా బహిరంగంగానే చేస్తాం. దాని గురించి మాట్లాడతాం. ఇన్నాళ్లూ ఎన్ని దేశాలు అణు పరీక్షలు చేపట్టినా మేం వాటి జోలికి వెళ్లలేదు. ఇకపై అలా మిగిలి పోవాలనుకోవట్లేదు. ఇతర దేశాల మాదిరిగానే మేమూ ఈ పరీక్షలు నిర్వహిస్తాం అని ట్రంప్ వెల్లడించారు. రష్యా, చైనా వద్ద చాలా అణ్వాయుధాలు ఉండి ఉంటాయి. మా దగ్గర అంతకంటే ఎక్కువే ఉన్నాయి. మావద్ద ఉన్న అణ్వాయుధాలతో ఈ ప్రపంచం మొత్తాన్ని 150 సార్లు పేల్చేయొచ్చు. కానీ, అణ్వస్త్రాల నిరాయుధీకరణ గురించి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో చర్చించా అని ట్రంప్ తెలిపారు. అమెరికా అణ్వాయుధ పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమైనట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ఎప్పుడు, ఎక్కడ ఈ పరీక్షలు నిర్వహించనున్నారన్న విషయాన్ని మాత్రం ట్రంప్ వెల్లడించలేదు. దక్షిణ కొరియాలోని బుసాన్‌లో ఇటీవల చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీకి ముందు 'ట్రూత్ సోషల్'లో దీనిపై పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అణ్వాయుధాలకు ఉన్న విధ్వంసకర శక్తి కారణంగా ఆ పరీక్షలు చేయకూడదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు నిర్ణయించుకున్నా. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. రష్యా, చైనా సహా ఇతర దేశాలు వేగంగా తమ అణు సామర్థ్యాలను పెంచుకుంటున్నాయి. అణ్వాయుధాల విషయంలో అమెరికా, రష్యా, చైనా ఐదేళ్లలోపు సమాన స్థాయికి చేరుకునే అవకాశముంది. అందుకే మన దేశం మళ్లీ అణ్వాయుధ పరీక్షలు ప్రారంభించాల్సిన సమయం వచ్చింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌కు దీనికి సంబంధించిన ఆదేశాలు జారీ చేశానని ట్రంప్ తెలిపారు.

# చైనాపై ట్రంప్ మళ్లీ పాతపాటే

## తైవాన్‌పై దాడి చేస్తే పరిణామాలు తీవ్రం

## హెచ్చరికలు చేసిన అమెరికా అధ్యక్షుడు

**వాషింగ్టన్,**

ఇటీవలే దక్షిణ కొరియా వేదికగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీ అయ్యారు. ఆరేళ్ల తర్వాత ఇద్దరూ కలిశారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్‌ను ట్రంప్ ప్రశంసలతో ముంచెత్తారు. గొప్ప నాయకుడు అంటూ కొనియాడారు. సమావేశం తర్వాత 10 శాతం సుంకాన్ని తగ్గిస్తున్నట్లు కూడా ట్రంప్ ప్రకటించారు. కానీ ఇంతలోనే ఏమైందో.. ఏమో తెలియదు గానీ.. తాజాగా చైనాకు ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గుతున్నాయనుకుంటున్న సమయంలో హెచ్చరికలు జారీ చేశారు. తైవాన్‌పై దాడిచేస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు ఆ దేశ ప్రజలకు బాగా తెలుసని వ్యాఖ్యానించారు. ఆదివారం సీబీఎస్ న్యూస్‌తో '60 మినిట్స్' ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడారు. ఈ సందర్భంగా తైవాన్‌పై చైనా దాడి చేస్తే అమెరికా సైన్యం పాల్గొంటుందా..? అని ప్రశ్న ఎదురైంది. 'ఇక్కడ నేను ఎలాంటి రహస్యాలు చెప్పలేను. అలాంటిది ఏదైనా జరిగితే మీకే ఆ విషయాలు తెలుస్తాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఉన్నంతకాలం మేం ఏమీ చేయబోమని వారు చెప్పారు. ఎందుకంటే వారికి పరిణామాలు ఎలా ఉంటాయో తెలుసు. అని ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత వారం దక్షిణ కొరియా వేదికగా ట్రంప్, జిన్‌పింగ్ సమావేశం అయ్యారు. రెండు గంటల పాటు పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. చైనాపై టారిఫ్‌లను 10 శాతం మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. అరుదైన ఖనిజాలకు సంబంధించిన సమస్య కూడా పరిష్కారమైందని చెప్పారు. చైనా నుంచి అమెరికాకు అరుదైన ఖనిజాల ఎగుమతులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదన్నారు. కానీ ఇంతలోనే ట్రంప్ స్వరం మారింది. కొద్దిరోజులకే ఏం జరిగిందో.. ఏంటో తెలియని పరిస్థితి.

# కాశీబుగ్గ ఘటనలో బాధ్యులు ఎవరు

## ప్రభుత్వం ఎందుకు ఉదాసీనంగా ఉంది

## ముందే పోలీసులు ఎందుకు రాలేదు

## ప్రజల్లో ఇప్పుడు ఇదే చర్చ

**శ్రీకాకుళం,**

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వరాలయం ఘటనలో నేరం నిర్వాహకు లపై తోసేసి చేతులు దులుపుకున్న యంత్రాంగం తీరు సరికాదు. సాధారణంగా జన సమూహాలు పోగయ్యేచోట ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతుంది. పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వ చర్యలకి ఎన్నోసార్లు ఎంతోమంది ఇబ్బందులు పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇక ఆలయాల్లో జరిగే విశేష క్రతువులప్పుడు పాలకుల ఆదేశాలతో అధికారులు తమ సిబ్బందిని సమాయత్తం చేయడం కనిపిస్తుంది. కనీ ఇక్కడ అలాంటిదేమీ జరగలేదు. అది ప్రైవేటు వ్యక్తులు నిర్వహించే ఆలయం. కార్యక్రమం గురించి మాకు ముందస్తు సమాచారం ఇవ్వలేదు. కాబట్టే ఈ ప్రమాదం జరిగిందని చేతులు దులుపుకోవడం ప్రజా సంరక్షణ పట్ల పాలకుల చిత్తశుద్ధికి అద్దం పడుతోంది. తిరుపతి ఘటన మరువక ముందే తాజాగా శ్రీకాకుళం లోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో దారుణం జరిగింది. మృతులంతా మహిళలు, పిల్లలు, వృద్ధులు. నిర్వాహకుల అలసత్వం, ప్రభుత్వ వైఫల్యం ఈ ఘటనలో కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. 2 ఎకరాల



సొంత భూమిలో హరిముకుంద్ పండా ఈ ఆలయాన్ని ప్రారంభించారు. 5 ఎకరాల విస్తీర్ణంలో రూ.20 కోట్ల వ్యయంతో ఆలయాన్ని నిర్మించారు. ఈ ఏడాది మే నుండే ఇక్కడ దర్శనాలు మొదలయ్యాయి. ఇంత తక్కువ సమయంలోనే ఆలయానికి ఇంత జనం పోటెత్తడానికి కారణమేంటి? 2 నుండి 3 వేల లోపు భక్తులకి మాత్రమే అవకాశమున్న ఆలయానికి 15 వేలకి మించి జనాలు ఎలా వచ్చారన్నది ముఖ్యం. శనివారం కార్తీక ఏకదాశి పర్వదినాన వేంకటేశ్వరున్ని దర్శించుకుంటే మీకు?' అంటూ సోషల్‌మీడియాలో విపరీత ప్రచారం చేశారు. ఆలయ నిర్మాణం గురించి గతంలో అనేకసార్లు విశేషంగా ప్రస్తావించారు. దీంతో స్వల్ప కాలంలోనే ఈ ఆలయం చిన్న తిరుపతిగా ప్రసిద్ధిలోకి వచ్చింది. ఇప్పుడు 'పవిత్ర దినం' అన్న ముద్ర అదనంగా తోడైంది. ఫలితంగా చుట్టుపక్కల గ్రామాల నుండి మహిళలు, పిల్లలు, వృద్ధులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఇంత విస్తృతంగా ప్రచారం చేసిన ఆలయ నిర్వాహకులు అందుకు తగిన స్థాయిలో పటిష్ట భద్రత ఏర్పాటు చేయలేదు. కనీసం ప్రైవేటు వాలంటీర్లతో రక్షణ చర్యలు కూడా చేపట్టలేదు. చివరకు పోలీసులకు కూడా సమాచారం ఇవ్వలేదు. దీంతో తొక్కిసలాట జరిగి 9మంది మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదం దానంతట అదే వచ్చిపడింది కాదు. నిర్వాహకులు, యంత్రాంగ లోపం ప్రధానంగా కనిపిస్తున్నాయి. వేకువజాము నుండే భక్తుల తాకిడి ఎక్కువైంది. అప్పటివరకు సందడిసందడిగా ఉన్న ఆలయ ప్రాంగణంలో ఒక్కసారిగా సంభవించిన అనుకోని ప్రమాదంతో భీకర ఆర్తనాదాలు చుట్టుముట్టాయి. ఏడుపులు, పెడబొబ్బలతో జనాలు పరుగులు పెట్టారు. అయినవారి ఆచూకి కానరాక, ఊపిరాడని ఆ గుంపులోనే తమవాళ్లని వెతుక్కున్నారు చాలామంది. ఏం జరిగిందో అర్థంకాని అయోమయంలో అరుస్తూ, ఏడుస్తూ బయటికి పరుగెత్తారు అనేకమంది. పూలసజ్జలు, ఆరతిపళ్లేలు, పూజాద్రవ్యాలు ఎక్కడపడితే అక్కడ చిందరవందరంగా పడిఉన్నాయి. రెప్పపాటు కాలంలో అంతా అయిపోయింది. అభంశుభం తెలియని అమాయకులు, పిల్లల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. దీనికి ఎవరు సమాధానం చెబుతారన్నది కావాలి.

# ప్రమాద ఘటనపై ప్రజల ఆగ్రహం

## ఎమ్మెల్యే కాలె యాదయ్యను నిలదీసిన జనం

**రంగారెడ్డి,**

చేవెళ్ల మండలంలో భారీ రోడ్డు ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎమ్మెల్యే కాలయ్య సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే ఎమ్మెల్యే కాలె యాదయ్యకు నిరసన సెగ తగిలింది. బస్సు ప్రమాదం జరిగిన చాలా సమయం తరువాత ఎమ్మెల్యే ఘటనా స్థలానికి చేరుకోవడంతో.. ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణ పనులు ఎందుకు చేపట్టడం లేదని ఎమ్మెల్యేను నిలదీశారు. అనేకసార్లు రోడ్డు విస్తరణ చేయాలని చెప్పినా నిర్లక్ష్యం చేశారని స్థానిక ప్రజలు ఆందోళనకు దిగారు. స్థానికులు నిరసన తెలపడంతో ఘటన స్థలం నుంచి ఎమ్మెల్యే కాలె యాదయ్య వెళ్లిపోయారు. ఈ రోడ్డు ప్రమాదం హృదయాలను కలిచివేస్తుంది. బస్సు, టిప్పర్ వేగంగా ఒకదానికొకటి ఢీ కొనడంతో మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారు. మరికొంత మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో బస్సు, లారీ డ్రైవర్లు సహా 10 మంది పురుషులు, 9 మంది మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఘటన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలు చేయడం గుండెను పిండేసేవిగా ఉన్నాయి. పోలీసులు, అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

# ఎల్లయ్యగౌడ్ కుటుంబంలో తీవ్ర విషాదం

## ముగ్గురు అక్కాచెల్లెళ్లు ప్రమాదంలో దుర్మరణం

**రంగారెడ్డి,**

రంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం ఓ కుటుంబంలో అంతులేని విషాదం నింపింది. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన ఎల్లయ్య గౌడ్ ముగ్గురు



కుమార్తెలు ఈ ప్రమాదంలో మృతిచెందారు. అక్కాచెల్లెళ్లు తనూష, సాయి ప్రియ, నందిని మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. హైదరాబాద్‌లోని కోఠి మహిళా కళాశాలలో చదువుతున్న ముగ్గురూ.. గత నెల 15న జరిగిన ఓ పెళ్లివేడుకలో సందడిగా గడిపారు. తల్లిదండ్రులతో పాటు బంధువులు ఘటనాస్థలికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. ఎల్లయ్యగౌడ్ డ్రైవర్‌గా పనిచేస్తూ పిల్లల్ని చదివించారు. ఆయనకు నలుగురు కుమార్తెలు. ఒక కుమార్తెకు వివాహం కాగా.. మిగిలిన ముగ్గురు కుమార్తెలు సోమరవాం జరిగిన రోడ్డు ప్రమాదంలో విగత జీవులుగా మారడంతో ఆ కుటుంబం, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. మరోవైపు యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్‌కు చెందిన అఖిలరెడ్డి అనే యువతి కూడా ఇదే ప్రమాదంలో చనిపోయారు. ఎంబీఏ చదువుతున్న కుమార్తె మృతితో అఖిల తల్లి, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఘటనాస్థలానికి వచ్చి బోరున విలపించారు.

# ప్రమాదంపై చంద్రబాబు, లోకేశ్ తీవ్ర సంతాపం

**అమరావతి,**

రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తమను కలచివేసిందన్నారు. ప్రమాదంపై స్పందిస్తూ... మృతులకు సంతాపం ప్రకటించారు. ఈ ప్రమాదం తీవ్రంగా కలిచివేసిందని.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం, మంత్రి తెలిపారు. 'తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో పలువురు ప్రయాణికుల మృతి తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చేరిన ప్రయాణికులు త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు.

# పెట్టుబడులు తేవడం..ఉపాధి కల్పించడం ప్రభుత్వం ముందున్న ప్రధాన లక్ష్యం ఇదే

## ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పెట్టుబడుల వెల్లువ

## ఎపిని ఉమ్మడిగా అభివృద్ధి చేసుకునే పరిస్థితి రావాలి

## ఎన్నికలప్పుడే రాజకీయాలు మాట్లాడుకోవాలి

## విశాఖ సిఐఐ సదస్సుపై నారా లోకేశ్ వివరణ

**అమరావతి,**

పెట్టుబడులు తేవడం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే తమ ముందున్న లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. విశాఖలో ఈ నెల సిఐఐ సదస్సు నిర్వహణ ముఖ్య ఉద్దేశ్యం కూడా ఎపికి పెట్టుబడులేనని అన్నారు. యువతకు ఉపాధి కల్పించడ మే తమ ప్రభుత్వ లక్ష్యమని నారా లోకేశ్ పునరుద్ఘాటించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ఈ 16 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధప్రదేశ్ రాష్ట్రానికి రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. సోమవారం ఉండవల్లిలో మంత్రి నారా లోకేశ్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఆర్సెల్లార్ మిట్టల్ రూ. 1.5 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతుందని వివరించారు. అన్ని రంగాల్లో ఆంధప్రదేశ్ రాష్ట్రం దూసుకుపోతుందని స్పష్టం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణెలి తమ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో విజన్ ఉన్న నాయకత్వం ఉందని చెప్పారు. విలేకర్ల సమావేశంలో మంత్రులు కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవికుమార్ కూడా పాల్గొన్నారు. విశాఖపట్నం వేదికగా నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు 300 మంది పారిశ్రామికవేత్తలు తరలి రానున్నారన్నారు. ఈ సదస్సులో 410 ఒప్పందాలపై సంతకాలు చేయబోతున్నట్లు మంత్రి నారా లోకేశ్ వివరించారు. ఈ భాగస్వామ్య సదస్సుకు కేవలం కంపెనీలను ఆహ్వానించడమే కాదని.. అక్కడ ఎకో సిస్టం క్రియేట్ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఏపీకి నవంబర్ మాసంలో పలు ప్రాజెక్టులు రాబోతున్నా యని చెప్పారు. ప్రోత్సాహకాల అంశంలో ఏపీతో పొరుగు రాష్ట్రాలు పోటీ పడవచ్చునని పేర్కొన్నారు. దేశ ఎఫ్‌డీఐ చరిత్రలో అతిపెద్ద పెట్టుబడి గూగుల్ పెట్టబోతుందని ఆయన వివరించారు. స్వదేశీ పెట్టుబడుల సాధనలో ఆంధప్రదేశ్ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని గుర్తు చేశారు. నెల్లూరులో బీపీసీఎల్ సంస్థ రూ. లక్ష కోట్ల పెట్టుబడి పెడుతుందన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తే అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయని లోకేశ్ అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చామని, అందుకోసం పోటీపడి పని చేస్తున్నామని చెప్పారు. గత 16 నెలల్లో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకొచ్చాయన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్ల ఏపీకి పెట్టుబడుల వెల్లువ సాధ్యమవుతోందని చెప్పారు. అనకాపల్లిలో ఆర్సెల్లార్ మిత్తల్ రూ.1.5 లక్షల కోట్లు, విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టబోతున్నట్లు చెప్పారు. దేశ ఎఫ్‌డీఐ చరిత్రలో అతిపెద్ద పెట్టుబడి గూగుల్ పెట్టబోతోంది. నెల్లూరులో బీపీసీఎల్ రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెడుతోంది. ఎన్టీపీసీ రూ.1.60 లక్షల కోట్లు పెట్టుబడులు పెడుతోంది. స్వదేశీ పెట్టుబడుల సాధనలో ఏపీ ప్రథమ స్థానంలో ఉంది. పెట్టుబడుల ఆకర్షణకు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తీసుకొచ్చాం. పోటీపడి పెట్టుబడులు సాధిస్తున్నాం. అనుభవం, సమర్థ నాయకత్వం ఉన్న ఏకైక రాష్ట్రం ఆంధప్రదేశ్. అర్సెల్లార్ మిత్తల్ పెట్టుబడుల కోసం ప్రధాని మోదీని చంద్రబాబు 2 సార్లు కలిశారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో నిర్వహించబోయే సీఐఐ సమ్మిట్‌కు పలువురు కేంద్ర మంత్రులు, పారిశ్రామిక వేత్తలు వస్తున్నారు. 45 దేశాల నుంచి 300 మంది పారిశ్రామిక వేత్తలు వస్తున్నారు. 410కి పైగా ఒప్పందాలు జరగనున్నాయి. ఇన్వెస్టర్లు, ప్రభుత్వం, ప్రజలు కలిస్తేనే.. ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టగలం. 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో ఆగిపోవట్లేదు.. ఇంకా సాధించాలని నారా లోకేశ్ అన్నారు. కులం, మతం పేరిట వైకాపా విద్వేషాలు రెచ్చగొడుతోంది. గూగుల్ పెట్టుబడులపై వైకాపా నేతలు దుష్ప్రచారం చేశారు. విశాఖలో చెట్లు పెరగవని అక్కడి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. పెట్టుబడులకు వైకాపా నేతలు సిఫార్సు చేసినా అంగీకరిస్తాం. రాష్ట్రాభివృద్ధి కోసం ముందుకొస్తే.. కలిసికట్టుగా ముందుకెళ్దాం. ఎన్నికలొచ్చినప్పుడే రాజకీయాలు.. ఆ తర్వాత రాష్ట్రాభివృద్ధే మన ధ్యేయం కావాల లోకేశ్ అన్నారు. ఈనెల 14, 15 తేదీల్లో విశాఖపట్నం వేదికగా సీఐఐ భాగస్వామ్య సదస్సును చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ సదస్సుకు వివిధ దేశాల నుంచి పలు కంపెనీ ప్రతినిధులు, వివిధ సంస్థల సీఈవోలతోపాటు ఉన్నతాధికారుల బృందాలు భారీగా తరలిరానున్నాయి. అందుకు తగిన ఏర్పాట్లను ఇప్పటికే ప్రభుత్వం చేపట్టింది. ఈ భాగస్వామ్య సదస్సు విజయవంతం చేసేందుకు ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళ్తుంది. రోవైపు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేశ్, పి. నారాయణ వేర్వేరుగా వివిధ దేశాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా దేశాల ఉన్నతాధికారులు, వివిధ సంస్థల సీఈవోలతో వరుసగా సమావేశాలు నిర్వహించారు. ఆ క్రమంలో ఏపీ రాజధాని అమరావతితోపాటు రాష్ట్రాభివృద్ధి కోసం తమ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వారికి సోదాహరణగా వివరించారు. అలాగే నవంబర్‌లో నిర్వహించే భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని వారిని కోరారు. ఈ నేపథ్యంలో ఈ సదస్సుకు భారీగా పలు దేశాల ప్రతినిధులు తరలి రానున్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# తీరు మార్చుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

ఎలుకతోలు తెచ్చి ఎన్నేళ్లు ఉతికినా...నలుపునలుపేగాని తెలుపు గాదయా అని సామెత. కాంగ్రెస్ పార్టీకి ఇది బాగా సరిపోతుంది. కెసిఆర్‌పై అసహనం, కెటిఆర్ రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరించడం..కుటుంబ పాలనా పెత్తనం వంటివన్నీ సహించలేక బిఆర్‌ఎస్ పాలనపై విసుగుతో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేశారు తప్ప.. కాంగ్రెస్ హామీలపైనో లేదా రేవంత్‌పై ప్రేమతోనో లేదా..రాహుల్, సోనియాలపై భక్తితోనే ప్రజలు ఓట్లు వేయలేదు. అలాగే బిజెపి ఆడిన నాటకాలు కూడా ప్రజలు తిరస్కరించారు. బండి సంజయ్ రాకతో బిజెపి మంచి స్థితికి వచ్చింది. కానీ బిజెపి అధ్యక్షుడిగా సంజయ్‌ను తలగించడం, కెసిఆర్‌తో లోపాయకారి ఒప్పందం చేసుకోవడం వంటి కారణాలతో కూడా బిజెపికి దక్కాల్సిన అధికారం కాంగ్రెస్‌కు దక్కింది. ఇవన్నీ నిజాలు. కానీ కాంగ్రెస్ పార్టీ ఇవన్నీ మరచిపోయి పాలన సాగిస్తోంది. బిఆర్‌ఎస్ పాపాలను విమర్శిస్తున్న వీరు తాము కూడా అదేపనిలో ఉన్నారు. పైరవీలు, పర్సెంటేజీలు, బెదరింపులు వంటి వ్యవహారాలపై బలంగా ప్రచారం సాగుతోంది. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు ఒక్కటంటే ఒక్కటి తీసుకోవడం లేదు. ఆరు గ్యారెంటీలు, అప్పులు తప్ప చేసిన నిర్ణయాత్మక కార్యక్రమాలు లేవు. మంత్రుల్లో అనైక్యత కారణంగా పనులు సాగడం లేదు. గుంటల రోడ్లను కూడా పూడ్చలేని అసమర్థత కనిపిస్తోంది. కాంగ్రెస్ రాజకీయాలు గతంలో కూడా ఇలాగే ఉండేవి. అందుకే ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరించారు. ఉమ్మడి ఎపిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారం చేపట్టాక కాంగ్రెస్ మార్కు రాజకీయాలను ప్రజలు మరచిపోయేలా చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 2004లో ముఖ్యమంత్రి అయిన రాజశేఖరరెడ్డి పార్టీ పైన, ప్రభుత్వంపైన పూర్తి పట్టు సాధించారు. దీంతో కాంగ్రెస్‌లో అసంతృప్త స్వరాలు, పాత జమానా తాలూకు వ్యవహారాలు కనపించకుండా పోయాయి. ప్రభుత్వంపై వైఎస్ తనదైన ముద్ర వేశారు. రాజశేఖరరెడ్డి కూడా కాంగ్రెస్‌ను ప్రాంతీయ పార్టీ స్థాయిలోనే నడిపారు. ఏక వ్యక్తి పాలనకు, ప్రాంతీయ పార్టీల కల్చర్‌కు అలవాటుపడిన తెలుగు ప్రజలకు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు జీర్ణించుకోవడం లేదు. ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో దశా దిశా లేకుండా పోయిందన్న అభిప్రాయం ప్రజల్లో ఏర్పడుతోంది. క్షేత్రస్థాయిలో పనులు కావడం లేదని సొంత పార్టీ ఎమ్మెల్యేలే గట్టిగా స్వరం వినిపిస్తున్నారు. మరోవైపు నిధుల కొరత కారణంగా చిన్న చిన్న పనులు కూడా మంజూరు చేయించలేని స్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ పరిణామాలతో వారిలో అసంతృప్తి చోటుచేసుకుంటోంది. ప్రభుత్వంలోనే కాదు, పార్టీలోనూ సిఎం రేవంత్‌రెడ్డికి పట్టు లేదన్న అభిప్రాయం బలపడుతోంది. ఎన్నికలకు ముందు రేవంత్ మాటతీరు, హామీల తీరు చూసి రేవంత్ రెడ్డి కూడా అలాగే వ్యవహరిస్తారనీ, కొత్తగా సంచనల నిర్ణయాలతో ముందుకు సాగాలని ఆశించారు. అయితే, వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. సురేఖ దంపతులపై ప్రజల్లో ముందునుంచీ సదభిప్రాయం లేదు. తాజా వ్యవహారంలో ఆమెపై చర్యలు తప్పవని అంతా భావించారు. ఆమె కుమార్తె అన్న మాటలకు సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసి ఉండాలి. అయితే పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చొరవ తీసుకొని కొండా సురేఖను ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్లారు. దీంతో ఆయన అప్పటికి శాంతించారు. నిజంగానే చర్యలు తీసుకుని ఉంటే కాంగ్రెస్ ఇమేజ్ పెరిగేది. సురేఖ దంపతులతో రేవంత్‌రెడ్డి రాజీ కుదుర్చు కున్నారన్న అభిప్రాయం ప్రజల్లో అసంతృప్తిని కలిగించింది. మరో వైపు మంత్రులు ఎవరికి వారు సర్వ స్వతంత్రులుగా వ్యవహరిస్తున్నారు. ఆ శాఖ, ఈ శాఖ అని లేకుండా అన్ని శాఖల్లో జోక్యం చేసుకుంటు న్నారని అంటున్నారు. ఎవరికి వారు ముఖ్యమంత్రులుగా భావించి వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రిని ప్రైవేట్ సందర్భాల్లో విమర్శిస్తున్న వారు కూడా ఉన్నారు. దీనికితోడు ప్రభుత్వంలో వివిధ స్థాయిలలో అవినీతి పెరిగిపోయింది. గ్రామపంచాయితీ లెవల్లో వేయి చేతిలో పెట్టనిదే ఏ పనీ జరగడం లేదు. ఎసిబి దాడులు చేస్తున్నా పిసరింత ప్రభావం కూడా కనిపించడం లేదు. ఉద్యోగుల అవినీతిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. కానీ అలా జరగడం లేదు. దీనికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంత్రులపై పట్టు లేదన్న వాదన బలపడింది. ఇకపోతే గందరగోళ నిర్ణయాలకు తోడు, అదేపనిగా గత బిఆర్‌ఎస్‌పై విమర్శలు చేస్తూ సాగుతున్నారు. దానిబదులు ఏదైనా అవినీతిపై గట్టి చర్య తీసుకుని ఉంటే ప్రభుత్వ ఇమేజ్ పెరగి ఉండేది. అలా కాకుండా కాంగ్రెస్ అధిష్టానానికి సంచులు మోస్తున్నారన్న ప్రచారం గ్రమస్థాయిలో నాటుకు పోచింది. ఇక ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు కూడా బెడిసి కొడుతున్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 42 శాతానికి పెంచాలన్న నిర్ణయం విషయంలో అపరిపక్వత బయటపడింది. ప్రజల్లో చులకన అయ్యారు. ముందూ వెనుకా ఆలోచించకుండా, చట్టపరమైన సమస్యలను అధ్యయనం చేయకుండా నిర్ణయం తీసుకోవడంతో ప్రభుత్వం అభాసుపాలయ్యింది. 42



శాతం రిజర్వేషన్లు ఇప్పించే బాధ్యత బిజెపిదేనంటూ దానిపై నెపాన్ని మోపడం కూడా చేతకానితనాన్ని రుజువు చేసింది. 42శాతం హామీ ఇచ్చింది కాంగ్రెస్ అయితే దానికి బిజెపిని బద్నాం చేయడం కూడా ప్రజలకు రుచించడం లేదు. పర్యవసానాలు ఆలోచించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని నిర్ణయం తీసుకుంది. మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పు అమలులో ఉన్నందున ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టులు కొట్టిపారేశాయి. దీంతో బీసీల ఆశలపై నీళ్లు చల్లినట్టయింది. రిజర్వేషన్లు పెంచడానికి అసెంబ్లీలో మద్దతు ప్రకటించిన రాజకీయ పార్టీలు ఇప్పుడు బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వంపైకి నెట్టి తప్పుకొంటున్నాయి. ఫలితంగా ఈ సమస్య పరిష్కార బాధ్యత ప్రభుత్వంపై పడింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధిస్తే కొంత ఇమేజ్ పెరుగుతుంది. లేదంటే అతఃపాతాళానికి పతనం తప్పదు. బిసికి టిక్కెట్ ఇచ్చి ప్రచారం చేస్తున్నా.. ఫలితం అందుకు విరుద్ధంగా ఉంటే మాత్రం ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మరింత పెరుగుతుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకుని బాధ్యతగా ముందుకు నడిపించాల్సిన ర ఆహుల్ సొంత రాజకీయాలతో మునిగి పోయారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలను చూసీచూడనట్లుగా పోతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే పార్టీ పుట్టి మునగడం ఖాయం. ఎందుకంటే కాంగ్రెస్ పాలనాతీరు చూస్తున్న ప్రజలు కెసిఆర్ నయం అన్న భావనకు వస్తున్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ మారకుంటే కాంగ్రెస్ పార్టీ మళ్లీ తెలంగాణలో ఇక అధికారంలోకి రావడం కల్ల.

## కమిషనర్ కి నోటీసు ఇచ్చిన కాంట్రాక్టర్లు

**విజయనగరం,**

నగర పాలక సంస్థ లో పలు అభివృద్ధి పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు కు రావాల్సిన బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిపివేసి, నవంబర్ 3 తేదీన నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందని నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య కు నోటీసు ఇచ్చినట్లు కాంట్రాక్టర్లు తెలియజేశారు. గురువారం ఉదయం కమిషనర్ కు నోటీసు కాంట్రాక్టర్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము గత 2 సంవత్సరములుగా పూర్తి చేసిన పనులుకు ఈ నాటి వరకు బిల్లులు చెల్లింపులు జరగలేదన్నారు. దీనివలన మేము ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అయినప్పటికినీ మీరు మమ్ములను పిలిచి క్రొత్తపనులకు టెండర్లు వేయండి పనులు చేసిన వెంటనే పేమెంటు ఇస్తానని చెప్పి మాట ఇచ్చారన్నారు. కానీ మేము సకాలంలో పనులు పూర్తి చేసినప్పటికి నేటి వరకు మాకు పేమెంటులు ఇవ్వటం జరగలేదన్నారు. గత బిల్లులు పేమెంట్సులు రాక క్రొత్త బిల్లులకు పేమెంటులు ఇవ్వకపోవడం వలన బ్యాంకుల నుండి మరియు ఇతర వ్యక్తుల నుండి తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని, మానసిక ఒత్తిడికి లోనువుతున్నామన్నారు. ఎన్ని ఇబ్బందులు పడుతున్నా మామిద త్వరితగతిన పనులు చేయమని మీరు మరియు ఇంజనీరింగు విభాగం వారు ఒత్తిడి తీసుకువస్తున్నారన్నారు. అంతే కాకుండా మాకు నోటీసులు జారీచేస్తుయున్నారన్నారు. ఈ విషయమై మా కోర్ కమిటీ సభ్యులు తమ పిలుపుమేరకు తే 25-10-2025ది శనివారం నాడు మధ్యాహ్నం 2 గంటలకు మీరు సమావేశం నిర్వహించారు. కానీ మీరు మాకోర్ కమిటీ సభ్యులు చర్చించిన అంశాలు పై మీ నుండి మాకు సానుకూల స్పందన రాకపోవటం వలన తే 03-11-20258 సోమవారం నుండి ప్రస్తుతం చేస్తున్న పనులు నిలుపుదల చేసి మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీసు ఎదుట దర్నా చేయుటకు నిర్ణయించుకొని ఈ నోటీసు ద్వారా తెలియజేస్తున్నామన్నారు. నోటీసు ఇచ్చిన వారిలో విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టులు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.బంగార్రాజు, అర్.రాజ్కుమార్, గౌరవ అద్యక్షులు ఎం.లింగారావు,పి.అశోక్, సబ్యులు నరేంద్ర,పి.శ్రీనివాస రాజు, డి.శ్రీనివాస్, వాసుదేవరావు, కె.శ్రీనివాసరావు,ఎం .శ్రీనివాస్, సత్యన్నారాయణ, సబ్యులు పాల్గొన్నారు.

## యాదాద్రిలో అమ్మవారికి లక్షపుష్పార్చన

**యాదగిరి గుట్ట,**

ప్రముఖ పుణ్య క్షేత్రంమైన యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిధిలో శనివారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని అమ్మవార్లకు ఉత్సవ మూర్తులకు వివిధ రకాల పుష్పాలతో లక్ష పుష్పార్చన పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు. వివిధ రకాల పుష్పాలతో స్వామివారికి అర్చన చేశారు. ప్రత్యేక మంగళహారతితో స్వామివారిని కొలిచారు. లక్ష పుష్పార్చన పూజలను ప్రతి మాసంలో శుద్ధ ఏకాదశి, బహుళ ఏకాదశి రోజున నిర్వహించడం ఆనవాయితీ వస్తుందని అర్చకులు తెలిపారు. ఈ పుష్పార్చన పూజలో స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదే విధంగా కార్తికమాసం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు దీపారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వరదల నష్టాన్ని అంచనా వేసి పంపండి

### కలెక్టర్లను ఆదేశించిన సిఎస్

**హైదరాబాద్,**

ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణంగా మొంథా తుఫాన్ ప్రభావంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో నేడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ టెలికాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 24 జిల్లాలు ఈ మొంథా తుఫాన్ కు ప్రభావితమయ్యాయని తెలిపారు. జిల్లాలలో జరిగిన పంట నష్టం తో పాటు, రహదారులు, నీటి వనరులు, పశువులు, ప్రాణ నష్టంతో పాటు ఇతర ప్రాథమిక వివరాలను వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. అదేవిధంగా ఇటీవల కాలంలో ఏవిధమైన సూచనలు లేకుండా 25 నుండి 30 సెంటీమీటర్ల వర్షపాతం ఆకస్మికంగా కురుస్తోందని, ఈ నేపథ్యంలో అత్యవసర సమయంలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లాల వారీగా ముందస్తు ప్రణాళికలను రూపొందించుకోవాలని సి.ఎస్ సూచించారు. తుఫాన్ ప్రభావంతో ఆయా జిల్లాలలో దెబ్బతిన్న రహదారులు, విద్యుత్ లైన్లు, నీటి వనరులకు తాత్కాలిక పునరుద్ధరణ పనులు ముమ్మరంగా చేపట్టినట్టు అధికారులు పేర్కొన్నారు. ఎక్కడైనా అంగన్వాడీ భవనాలు, పాఠశాల భవనాలు ధ్వంసం అయితే వాటి పునరుద్ధరణకు వెంటనే నిధులు మంజూరు చేస్తున్నట్టు సీఎస్ తెలిపారు. అదే విధంగా తరచుగా ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి, శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని, అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. నష్టపరిహారం అందించేందుకు వీలుగా నష్టం వివరాలను సోమవారం వరకు పంపించాల్సిందిగా కోరారు. ఎలాంటి అలసత్వం లేకుండా పునరావాస చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఓట్లు వేయకుంటే పథకాలు ఆపుతారా

బెదిరింపు రాజకీయాలు సహించేది లేదు
సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ తలసాని

**హైదరాబాద్,**

: రేవంత్ రెడ్డి అలవాట్లు అందరికి ఉండవని, ప్రజలను భయపెడితే చూస్తూ ఊరుకోమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో పలువురు బీఆర్ఎస్ నాయకులతో కలసి ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయకపోతే పథకాలు ఆగుతాయని అన్నారని.. ప్రజలను రేవంత్ రెడ్డి భయపెడుతున్నారా? అని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలు ఆగితే పోరాటం ఎలా చేయాలో తమకు తెలుసు అని చెప్పారు. అసెంబ్లీని ఏ విధంగా స్తంభింపచేయాలో కూడా తెలుసు అని అన్నారు. అసెంబ్లీలో మాట్లాడకుండా పనిచేసే ఎమ్మెల్యేలు చాలామంది ఉన్నారని అన్నారు. మాగంటి గోపీనాథ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని చెప్పారు. ఆయన చివరి వరకు ప్రజల్లో ఉన్నారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా కాశీబుగ్గ తొక్కిసలాటలో చనిపోయిన భక్తులకు మాజీ మంత్రి సంతాపం తెలిపారు. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా భాష మార్చుకోవాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ధైర్యం ఉంటే ఒపీనియన్ పోల్‌కు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. 23 నెలల్లో రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగరంలో ఎక్కడ తిరిగారో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో రూ. 44 వేల కోట్లు హైదరాబాద్ నగరంలో ఖర్చు పెట్టామని.. కాంగ్రెస్ కేవలం రూ. 4,600 కోట్లు మాత్రమే ఉమ్మడి రాష్ట్రంలో ఖర్చు పెట్టిందని చెప్పారు. హైదరాబాద్ నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇళ్ళు అయినా కట్టారా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఉన్నారా? లేక వేరే దేశంలో ఉన్నారా? అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆడబిడ్డలకు తులం బంగారం, వృద్ధులకు, మహిళలకు పింఛన్లు ఇస్తామన్న రేవంత్ రెడ్డిని ఎక్కడ కట్టేయాలని ÷ర్ అయ్యారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలిచిన తర్వాత 4 వేల కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందని నిరూపిస్తే రాజీనామాకు తాను సిద్ధంగా ఉన్నట్లు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ డిమాండ్‌తోనే అజారుద్దీన్‌కు మంత్రి పదవి వచ్చిందని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతోనే అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లింలకు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 23 నెలల్లో రేవంత్ రెడ్డి పాలనపై చర్చకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఎన్టీఆర్‌కు మాగంటి గోపీనాథ్ వీరాభిమాని అని.. ఎన్టీఆర్‌తో కలిసి మాగంటి గోపీనాథ్ తిరిగారని గుర్తు చేశారు. కమ్మ సామాజికవర్గం ఓట్ల కోసం ఎన్టీఆర్ విగ్రహం గురించి మాట్లాడారని చెప్పారు. సన్నబియ్యం, రేషన్ కార్డులు తప్ప సీఎం రేవంత్ రెడ్డి ఏం మాట్లాడటం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని నిరూపిస్తే తాను రాజీనామాకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. అన్నపూర్ణ అంటే కేసీఆర్ కుటుంబం పేరు కాదు కదా.. అన్నపూర్ణ క్యాంటీన్ల పేరును ఇందిరమ్మ క్యాంటీన్లుగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశానికి రెండవ రాజధాని నగరం స్థాయిలో హైదరాబాద్ అభివృద్ధి చెందిందని చెప్పారు. ప్రభుత్వాన్ని సర్కస్ కంపెనీలా నడిపిస్తున్నారని ÷ర్ అయ్యారు. భయంతోనే అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకున్నారని దుయ్యబట్టారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో రూ. 4 వేల కోట్ల అభివృద్ధి ఎక్కడ జరిగిందో సీఎం చూపించాలని డిమాండ్ చేశారు.

## కాశీబుగ్గ మృతుల కుటుంబాకు లోకేశ్ పరామర్శ

ఒక్కో కుటుంబానికి 15లక్షల పరిహారం ప్రకటన

క్షతగాత్రులకు 3లక్షల చొప్పున అందిస్తామని హామీ

**శ్రీకాకుళం**

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల చొప్పున సాయం అందిస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. క్షతగాత్రులకు రూ.3 లక్షల చొప్పున సాయం చేస్తామని ప్రకటించారు. కాశీబుగ్గలోని ఘటనా స్థలితో పాటు, పలాస ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎంతో ఉదారతతో 94 ఏళ్ల వృద్ధుడు సొంత ఖర్చుతో వెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మించారు. ఇంత మంది భక్తులు వస్తారని ఎవరూ ఊహించలేదు. బారికేడ్లు ఏర్పాటు చేసినా రద్దీ కారణంగా సరిపోలేదన్నారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి, ఎమ్మెల్యే, అధికారులను అప్రమత్తం చేశాం. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటాం అని అన్నారు. తొక్కిసలాట ఘటనపై సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. ప్రజలకు దేవుడిని దగ్గర చేయాలనే సదుద్దేశంతో ఈ ఆలయం నిర్మించారు. తొక్కిసలాట ఘటనపై ఆలయ నిర్వాహకులు, సిబ్బందిని ప్రశ్నిస్తాం అని అన్నారు. పలాస ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 16 మందికి ప్రాణాపాయం లేదు. తీవ్రగాయాలైన వారికి మెరుగైన చికిత్స అందిస్తాం అని లోకేశ్ తెలిపారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, అనిత, కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష తదితరులు బాధితులను పరామర్శించిన వారిలో ఉన్నారు.

## సిలిండర్ పేలడంతో అగ్నిప్రమాదం

**అంబేద్కర్**

అంబేద్కర్ కోనసీమ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. కె. గంగవరం మండలం కోటిపల్లి రేవులో శనివారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. కోటిపల్లి రేవులో ఉన్న కాకా హోటల్లో టీ కాసేందుకు గ్యాస్ స్టవ్ వెలిగిస్తుండగా గ్యాస్ సిలిండర్ పేలిపోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు వెంటనే అప్రమత్తమై హోటల్లో ఉన్న మహిళను బయటకు తీసుకురావడంతో ప్రాణనష్టం తప్పింది. అగ్నిప్రమాద విషయాన్ని స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలని ఆర్పివేశారు. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. అగ్నిప్రమాదాలు జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అగ్నిమాపక సిబ్బంది సూచించారు.

## బాధిత కుటుంబానికి చెక్కు అందించిన గంటా

**విశాఖపట్టణం,**

బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మద్ది పంచాయతీ తుని పొలం గ్రామానికి చెందిన కాళ్ల ధనశ్రీ గత నెల 30న పల్లి గెడ్డలో గల్లంతై మృతి చెందారు. శనివారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ప్రభుత్వం తరఫున రూ.4 లక్షల పరిహారం చెక్కును మృతురాలి తల్లిదండ్రులు శ్రీను, దుర్గలకు అందజేశారు. వారికి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా స్థానికులు గ్రామంలో దీర్ఘకాలికంగా ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె ఆనందరావు, సీఐ సీహెచ్ శ్రీదర్, మండల తెదేపా అధ్యక్షుడు కె.రమణ, స్థానిక నాయకులు కె.నరేష్ కుమార్, కె.సత్యనారాయణ, మొకర అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రేగిపోతున్న కామాంధులు

పారిశుద్యకార్మికురాలిపై అత్యాచారం

బాలికపై సామూహిక అత్యాచారం

**హైదరాబాద్,**

అత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. హైదరాబాద్ నగరంలోని బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికురాలిపై అత్యాచారానికి పాల్పడ్డాడో కామాంధుడు. శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటన ఒకరోజు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రతీరోజు లాగే బాధితురాలు తన విధులను నిర్వహిస్తోంది. ఈ క్రమంలో ఉన్నట్టుండి ఓ వ్యక్తి ఆమెను బలవంతం చేశాడు. ఎర్రగడ్డ ఈఎస్ఐ ఆసుపత్రి సమీపంలోని ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై కార్మికురాలిపై రాజు అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ దారుణ ఘటనపై బాధిత మహిళ బోరబండ పోలీసులను ఆశ్రయించింది. వెంటనే కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు రాజును అదుపులోకి తీసుకున్నారు. మద్యం మత్తులో రాజు.. పారిశుద్ధ్య కార్మికురాలిపై అత్యాచారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. నిందితుడు మోడల్ కాలనీలో ఓ అపార్ట్‌మెంట్‌లో వాచ్మెన్‌గా పని చేస్తున్నట్టు సమచారం. ఇదిలావుంటే ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలంలో దారుణం జరిగింది. బాలిక (13)పై సామూహిక అత్యాచార ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికపై అదే గ్రామానికి చెందిన ముగ్గురు అత్యాచారానికి పాల్పడ్డారు. శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఓ బాలుడు వచ్చి 'నీ తమ్ముడు కింద పడిపోయాడు' అని బాలికకు మాయమాటలు చెప్పి ఓ ఇంటి వద్దకు తీసుకెళ్లాడు. ఆ తర్వాత ఇద్దరు బాలురతో కలిసి ఓ యువకుడు.. బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు. బాలిక తల్లిదండ్రులు పని మీద హైదరాబాద్ వెళ్లగా, ఇంట్లో ఉన్న నానమ్మ, తాతయ్య బయటకు వెళ్లారు. బాలిక తల్లి.. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితులపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. వారికోసం గాలిస్తున్నామని అన్నారు.

## ఎన్డీఎవి విభజన రాజకీయాలు

సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లింపు

ఎన్నికల ప్రచారంలో ప్రియాంక విమర్శలు

**పాట్నా,**

ఎన్నికల్లో గెలిచేందుకు ఎన్డీయే సర్కారు విభజన రాజకీయాలకు పాల్పడుతోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. నకిలీ జాతీయవాదాన్ని ప్రచారం చేస్తోందని విమర్శించారు. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేకపోవడంతోనే.. ఓట్ల చోరీకి పాల్పడుతోందని భాజపాపై మండిపడ్డారు. ఓట్ల తొలగింపు అనేది హక్కుల ఉల్లంఘనతో సమానమని పేర్కొన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బెగుసరాయ్‌లో తన తొలి ప్రచార సభలో ఈమేరకు ప్రసంగించారు. దేశాభివృద్ధికి బిహార్ ఎంతో దోహదపడిందని, రాష్ట్రాభివృద్ధి విషయంలో మాత్రం వెనుకబడిపోయిందన్నారు. నెహ్రూ, ఇందిరా గాంధీలను భాజపా నేతలు విమర్శిస్తున్నారు. నిరుద్యోగం, వలసల వంటి అసలైన సమస్యలను పట్టించుకోవడం లేదు. విభజన రాజకీయాలు చేస్తున్నారు. అయినప్పటికీ.. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేకపోయారు. అందుకే ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు. ఎన్డీయే వాగ్దానాలు చూసి మోసపోవద్దని ఓటర్లకు సూచించారు. బిహార్‌లో డబుల్ ఇంజిన్ సర్కారు లేదని, ప్రతిదీ దిల్లీ నుంచి నియంత్రిస్తారని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ఎన్డీయే పాలనలో ప్రైవేటీకరణ పెద్దఎత్తున జరుగుతోందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ కొందరికి అప్పగించారని ఆరోపించారు. అంతకుముందు పట్నా విమానాశ్రయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి (ఎఔఆఎం ్గ్గ÷÷తిజీనిఇ।) విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భాజపా కోటి ఉద్యోగాల హామీపై స్పందిస్తూ.. ఇన్నేళ్ల పాలనలో ఏం చేసిందని ప్రశ్నించారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## ఆసుపత్రి నుంచి శ్రేయాస్ అయ్యర్ డిశ్చార్జ్

టీమిండియా స్టార్ క్రికెటర్ శ్రేయాస్ అయ్యర్ ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డే మ్యాచ్ సమయంలో గాయపడిన విషయం తెలిసిందే. హర్షిత్ రాణా బౌలింగ్‌లో ఆసీస్ ఆటగాడు అలెక్స్ క్యారీ ఇచ్చిన క్యాచ్ పట్టే ప్రయత్నంలో.. శ్రేయాస్ పక్కటెముకలకు బలమైన గాయమైంది. దీంతో వైద్య సిబ్బంది సహాయంతో శ్రేయాస్ గ్రౌండ్ వీడాడు. గాయం తీవ్రం కావడంతో అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించి ఐసీయూలో ట్రీట్మెంట్ అందించారు. తాజాగా శ్రేయాస్ అయ్యర్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. ఈ విషయాన్ని బీసీసీఐ 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. శ్రేయాస్ అయ్యర్ ఆరోగ్యం కుదుటపడిందని.. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారని తెలిపింది. ఈ సందర్భంగా సిడ్నీ డాక్టర్ కొరొష్ హగిగి, అతడి వైద్య బృందానికి, అదేవిధంగా భారత్‌కు చెందిన



డాక్టర్ దిన్షా పార్దీవాలాకు బీసీసీఐ ధన్యవాదాలు చెప్పింది. శ్రేయాస్ త్వరగా కోలుకునేలా మెరుగైన చికిత్స అందించినందుకు కృతజ్ఞతలు తెలిపింది. అయితే శ్రేయాస్ అయ్యర్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయినప్పటికీ కొన్నాళ్లు సిడ్నీలోనే ఉండనున్నట్లు బీసీసీఐ వెల్లడించింది. విమాన ప్రయాణం చేయొచ్చునని వైద్యులు చెప్పిన తరువాతే.. శ్రేయాస్ ఇండియాకి తిరిగి రానున్నాడు.



ఇక తన హెల్త్‌పై సోషల్ మీడియా వేదికగా శ్రేయాస్ అయ్యర్ రెండ్రోజుల క్రితం స్పందించాడు. ప్రస్తుతం కోలుకుంటున్నాను. రోజురోజుకు మరింత మెరుగ్గా అనిపిస్తుంది. క్లిష్ట సమయంలో అండగా నిలిచిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలని శ్రేయాస్ తెలిపాడు.

## ప్రో కబడ్డీ లీగ్-12వ సీజన్ విజేత ఢిల్లీ

### ఉత్కంఠ పోరులో పుణేరి పల్టాన్‌పై విజయం!

### 12 సీజన్లలో రెండోసారి ఛాంపియన్‌గా దబాంగ్ ఢిల్లీ

ప్రో కబడ్డీ లీగ్–12వ సీజన్‌లో దబాంగ్ ఢిల్లీ కేసీ విజేతగా అవతరించింది. ఢిల్లీలోని త్యాగరాజ్ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం ఉత్కంఠగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో 31–28 తేడాతో టేబుల్ టాపర్ పుణెరి పల్టన్‌ను ఓడించింది. ఫలితంగా ఆషు మాలిక్ కెప్టెన్సీలోని ఢిల్లీ రెండోసారి పీకేఎల్ టైటిల్ అందుకుంది. గతంలో 8వ సీజన్‌లో ఢిల్లీ ట్రోఫీ నెగ్గిన విషయం తెలిసిందే. ప్రస్తుత హెడ్ కోచ్ జోగిందర్ నర్వాల్ అప్పుడు ఆ జట్టుకు కెప్టెన్‌గా ఉండటం విశేషం. తద్వారా పీకేఎల్‌లో కెప్టెన్‌గా, హెడ్‌కోచ్‌గా టైటిల్ గెలిచిన రెండో వ్యక్తిగా జోగిందర్ నిలిచాడు.
ఈ విజయంతో దబాంగ్ ఢిల్లీ ఓ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. సీజన్ 2లో యు ముంబా తర్వాత, సొంతగడ్డపై ఆడుతూ ట్రోఫీ గెలిచిన తొలి జట్టుగా రికార్డు సృష్టించింది. ఇదే మ్యాచ్‌లో ఢిల్లీ డిఫెండర్ ఫజల్ అత్రాచలి పీకేఎల్ చరిత్రలోనే అత్యంత విజయవంతమైన విదేశీ ఆటగాడిగా నిలిచాడు. ఇక పుణెరి పల్టన్‌తో ఆద్యంతం ఉత్కంఠగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో ఢిల్లీ రైడర్ నీరజ్ నర్వాల్ 8 పాయింట్లతో సత్తా చాటగా.. అజింక్య పవార్ 6 పాయింట్లతో రాణించాడు. మరోవైపు, పుణెరి పల్టన్ తరఫున ఆదిత్య షిండే సూపర్ టెన్ సాధించినా.. అభినేష్ నాదరాజన్ 4 ట్యాకిల్ పాయింట్లతో మెప్పించినా ఫలితం లేకుండా పోయింది. మ్యాచ్ ఆరంభం నుంచి ఆధిపత్యం చెలాయించిన దబాంగ్ ఢిల్లీ ఫస్టాఫ్‌లో పుణేరి పల్టాన్ ఒకసారి ఆలౌట్ చేసి 20–14తో ఆధిక్యంలో నిలిచింది. తొలి అర్ధ భాగంలో రైడింగ్‌లో 13 పాయింట్స్ సాధించిన దబాంగ్ ఢిల్లీ.. 3 ట్యాకిల్ పాయింట్స్ అందుకుంది. సెకండాఫ్‌లో మాత్రం దబాంగ్ ఢిల్లీ అనూహ్యంగా తడబడింది. రైడర్స్ విఫలమవ్వడంతో ప్రత్యర్థి చేతిలో ఒకసారి ఆలౌట్ అయ్యింది. దాంతో స్కోర్లు సమమై మ్యాచ్ ఉత్కంఠగా మారింది. కానీ ఫజల్ అట్రాచలీ కీలక ట్యాకిల్ పాయింట్‌తో ఆధిక్యం అందించి విజయాన్ని ఖాయం చేశాడు. సెకండాఫ్‌లో దబాంగ్ 4 రైడింగ్ పాయింట్స్‌తో పాటు 5 ట్యాకిల్ పాయింట్స్ సాధించగా.. పుణేరి పల్టాన్ 8 రైడింగ్ పాయింట్స్‌తో పాటు 3 ట్యాకిల్ పాయింట్స్ అందుకుంది. ఫస్టాఫ్ వైఫల్యం పుణేరి పల్టాన్ ఓటమిని ఖరారు చేసింది. ఈ సీజన్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చిన తెలుగు టైటాన్స్ క్వాలిఫయర్–2లోనే నిష్క్రమించిన విషయం తెలిసిందే.



## రోహన్ బోపన్న ఆటకు గుడ్? బై

### ప్రొఫెషనల్ టెన్నిస్‌కు రిటైర్మెంట్

భారత టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న ప్రొఫెషనల్ ఆటకు గుడ్?బై చెప్పేశాడు. ఈ మేరకు తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ఇన్?స్టాగ్రామ్?లో పేర్కొన్నాడు. సుదీర్ఘమైన కెరీర్?లో తనకు సహకరించిన వాళ్లందరికీ, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపాడు. ఆయనకు స్టార్ అథ్లెట్లు సానియా మీర్జా, పీవీ సింధు శుభాకాంక్షలు తెలిపారు. 2002లో అరంగేట్రం చేసిన బోపన్న దాదాపు రెండు దశాబ్దాలకు పైగా టెన్నిస్?లో అనేక టోర్నమెంట్?ల్లో ఆడాడు. కాగా, 45ఏళ్ల బోపన్న భారత్? తరఫున గతేడాదే తరఫున రిటైర్మెంట్ ప్రకటించినా, ఇప్పటిదాకా ప్రొఫెషనల్



గ్రాండ్‌స్లామ్ అలాగే %్యూా% టోర్నీల్లో కొనసాగాడు. ఇకపై టెన్నిస్?కు సంబంధించి ఏ టోర్నీలోనూ బోపన్న బరిలో దిగడు. 'ఇక గుడ్? బై, కానీ ఇది ముగింపు కాదు. మనకు జీవితాన్నిచ్చిన దానికి వీడ్కోలు ఎలా పలుకుతాం? అయితే 20ఏళ్ల ఈ సుదీర్ఘమైన జర్నీ తర్వాత రాకె?ట్?ను వదిలేస్తున్నాను. ఇది రాస్తున్నప్పుడు నా నా హృదయం బరువెక్కింది. భారత్?లోని కూర్గ్ అనే చిన్న పట్టణంలో మొదలైన నా ప్రయాణం ప్రపంచంలోని అతిపెద్ద టోర్నీల దాకా సాగడం అవాస్తంగా అనిపిస్తాయి. టెన్నిస్ ఒక ఆట మాత్రమే కాదు. నేను ఓడిపోయినప్పుడు నా



బలాన్ని, ప్రపంచం నన్ను అనుమానించినప్పుడు నమ్మకాన్ని ఇచ్చింది''నా తల్లిదండ్రులే నా హీరోలు. నాకు మద్దతుగా ఉంటూ వాళ్లు ప్రతీది ఇవ్వడం వల్లే నేను నా కల నెరవేర్చుకోగలిగాను. నా కోసం మీరు చేసిన త్యాగాలు నేను మర్చిపోను. నా సోదరి రష్మీ అన్నింటిలోనూ నన్ను ప్రోత్సహించింది. అలాగే నేను సాధించిన ప్రతి విజయం వెనుక నా భార్య సుప్రియ ప్రేమ, ఓర్పు ఉంది. నేను గత సంవత్సరాల్లో నేను ఆడిన ప్రతి మ్యాచ్‌లోనూ నా కూతురు త్రిధ కోసమే ఆడాను. నువ్వు ప్రాణం' అని బోపన్న ఎమోషనల్ నోట్ పోస్టు చేశాడు. బోపన్న తన కెరీర్‌లో ఇప్పటి వరకూ 26 డబుల్స్ టైటిల్స్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల డబుల్స్ టైటిల్‌ను కూడా అందుకున్నాడు. దీంతో పాటు డబుల్స్‌లో నెం.1 ర్యాంక్ సాధించాడు. 2017లో ఫ్రెంచ్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ ఛాంపియన్‌గానూ చరిత్రకెక్కాడు. 2018 ఆసియా గేమ్స్?లో బోపన్న- దివిజ్ జోడీ పురుషుల డబుల్స్?లో గోల్డ్? మెడల్ దక్కించుకుంది. 2022 ఆసియా గేమ్స్?లో మిక్స్?డ్ డబుల్స్?లోనూ బోపన్న పసిడి దక్కించుకున్నాడు. 2010, 2023లో యూఎస్ ఓపెన్‌లో డబుల్స్ ఫైనల్ వరకూ చేరుకున్నాడు. ప్రతిష్టాత్మక వింబుల్డన్‌లో మూడుసార్లు (2013, 2015, 2023), ఫ్రెంచ్ ఓపెన్‌లో (2022, 2024) రెండుసార్లు డబుల్స్ సెమీస్?కు అర్హత సాధించాడు. 2012, 2016 ఒలింపిక్స్‌లోనూ బోపన్న భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. అలాగే టెన్నిస్?లో బోపన్న అందించిన సేవలకుగానూ భారత ప్రభుత్వం అతడికి 2018లో అర్జునా అవార్డు ప్రదానం చేసింది.



## రోహిత్, కోహ్లీల రికార్డులను బద్దలుకొట్టిన బాబర్


టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో పాకిస్తాన్ స్టార్ బ్యాట్స్‌మెన్ బాబర్ ఆజం ఒక అద్భుతమైన మైలురాయిని చేరుకున్నారు. ఇటీవల సౌతాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లోని రెండో మ్యాచ్‌లో 11 పరుగుల ఇన్నింగ్స్‌తో బాబర్ ఆజం అత్యధిక పరుగులు చేసిన పురుషుల టీ20 అంతర్జాతీయ బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. ఈ క్రమంలో ఆయన భారత దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను అధిగమించారు. పాకిస్తాన్ తరఫున బాబర్ ఆజం టీ20లకు తిరిగి రావడం అంత గొప్పగా లేదు. అతను రెండు బంతుల్లో డకౌట్ అయి పెవిలియన్‌కు తిరిగి వెళ్ళాడు. అయితే, మూడు మ్యాచ్‌ల సిరీస్‌లోని రెండో గేమ్‌లో ఈ కుడిచేతి బ్యాట్స్‌మెన్ కొంత సరిదిద్దుకున్నాడు. పాకిస్తాన్ 111 పరుగుల లక్ష్యాన్ని తొమ్మిది వికెట్లు చేతిలో ఉండగా, 41 బంతులు మిగిలి ఉండగానే ఛేదించడంతో 18 బంతుల్లో 11 పరుగుల అజేయమైన ఇన్నింగ్స్‌తో ఒక బౌండరీ సహాయంతో రీఎంట్రీ ఇచ్చాడు. ఈ 11 పరుగుల



ఇన్నింగ్స్ కారణంగా బాబర్ ఆజం ఒక అద్భుతమైన టీ20 రికార్డును సాధించాడు. భారతదేశానికి చెందిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను అధిగమించాడు. బాబర్ 123 ఇన్నింగ్స్‌లలో 4234 పరుగులతో పురుషుల టీ20లలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అతను మాజీ భారత కెప్టెన్ రోహిత్‌ను అధిగమించాడు. రోహిత్ 151 ఇన్నింగ్స్‌లలో 4231 పరుగులు సాధించాడు. మరోవైపు విరాట్ కోహ్లీ 117 ఇన్నింగ్స్‌లలో 4188 పరుగులతో తన కెరీర్‌కు ముగింపు పలికాడు. బాబర్ (39.57) రోహిత్ (32.05) కంటే ఎక్కువ సగటును కొనసాగించినప్పటికీ అది విరాట్ (48.69) తో పోలిస్తే తక్కువ. ముగ్గురిలో రోహిత్ అధిక స్ట్రైక్ రేట్‌ను కొనసాగించాడు. బాబర్ డోనోవాన్ ఫెర్రేరా బౌలింగ్‌లో లాంగ్–ఆఫ్‌కు సింగిల్ తీసి



అతను ఈ ఘనతను సాధించాడు. ఆసియా కప్ జట్టు నుండి అతని మినహాయింపుపై విమర్శలు వచ్చిన తర్వాత మాజీ పాకిస్తాన్ కెప్టెన్‌ను టీ20 జట్టులోకి తిరిగి పిలిచారు. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో చిరకాల ప్రత్యర్థి భారతదేశంతో జరిగిన కీలక మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత పాకిస్తాన్ ఆసియా కప్‌ను కోల్పోయింది. ఇది వచ్చే ఏడాది భారతదేశం, శ్రీలంకలో జరగనున్న టీ20 ప్రపంచ కప్ ముందు బాబర్‌ను తిరిగి జట్టులోకి చేర్చడానికి థింక్ ట్యాంక్‌ను ప్రేరేపించింది. 2024లో ప్రపంచ కప్ విజయం తర్వాత భారత ద్వయం తమ టీ20 కెరీర్‌కు ముగింపు పలకడంతో టీ20లలో రన్–స్కోరింగ్ చార్ట్‌ల పరంగా రోహిత్, విరాట్ కంటే బాబర్ చాలా ముందుంటాడు. బాబర్ ఏకైక ప్రముఖ పోటీదారుగా ప్రస్తుతం ఇంగ్లాండ్‌కు చెందిన జోస్ బట్లర్ కనిపిస్తున్నాడు. అతను 132 ఇన్నింగ్స్‌లలో 3,869 పరుగులు సాధించాడు. లాహోర్‌లోని గడ్డాఫీ స్టేడియంలో జరిగిన రెండో టీ20లో సౌతాఫ్రికాను తొమ్మిది వికెట్ల తేడాతో ఓడించిన తర్వాత పాకిస్తాన్ మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను సమం చేసింది. రెండు జట్లు ఇప్పుడు నవంబర్ 1, శనివారం అదే వేదికలో సిరీస్ డిసైడర్ కోసం ఒకదానితో ఒకటి తలపడతాయి. రెండో టీ20 గురించి చెప్పాలంటే.. ఫాహీమ్ అష్రఫ్ నాలుగు వికెట్లు తీశాడు. పాకిస్తాన్ ప్రొటీస్‌ను 19.2 ఓవర్లలో 110 పరుగులకే ఆలౌట్ చేసింది. ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ సైమ్ అయూబ్ 71 పరుగుల అజేయమైన ఇన్నింగ్స్‌తో తిరిగి రావడంతో పాకిస్తాన్ లక్ష్యాన్ని సులభంగా ఛేదించింది.



## ఎల్ ఓ సి అందజేసిన మర్రి నిరంజన్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా నవంబర్ 3 సోమవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్టు మండల్ మజీద్ పూర్ (పీర్లగూడెం) గ్రామానికి చెందిన మారగోని మనేమ్మ %ఔ%'/, యాదయ్య అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం మారగోని శ్రీకాంత్ ద్వారా తెలుసుకున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆపద్బాంధవుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టిపిసిసి సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సహకారంతో (వైద్య ఖర్చుల నిమిత్తం) 2,50000/- రెండు లక్షల యాభై వేల రూపాయల %బాజ% (ఎల్ఓసి) ని మంజూరు చేయించి సోమవారం రోజున వారి కుమారుడు శ్రీకాంత్ కి అందజేసిన మర్రి నిరంజన్ రెడ్డి, ఇందుకు గాను కుటుంబ సభ్యులు మరీ నిరంజన్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారికి పత్రాలు అందజేసిన కొండూరి రమేష్



రంగారెడ్డి జిల్లా నవంబర్ 3 : తులేకాలన్ (పేతుళ్ళ) గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పండగ ఇబ్రహీంపట్నం మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్, మరియు పార్టీ సీనియర్ నాయకులు సత్తు శేషంక్ రెడ్డి, చేతుల మీదుగా ఆదర్ల యాదమ్మ , సూర్వి పాండు , షామల లక్ష్మమ్మ గార్లకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఐనా సందర్భంగా మంజూరు పత్రాలు ఇవ్వడం జరిగింది.. ఈ సందర్భంగా కోడూరి రమేష్, మాట్లాడుతూ తులేకాలన్ గ్రామంలో మొదటి విడతలో భాగంగా 37 ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ అవ్వడం జరిగింది.. అందులో భాగంగానే నిజమైన అర్హత కలిగిన పేద కుటుంబలైన మరో ముగ్గురికి స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేపించడం జరిగింది.. మరియు గ్రామానికి మరో 100 నుండి 150 ఇండ్లు అవసరం వున్నాయ్ వాటిని కూడా అతి త్వరలో విడతల వారీగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇప్పించేలా కాంగ్రెస్ పార్టీ బాధ్యత తీసుకుంటుంది అని ప్రతి సందర్భంలో గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండ్డగా నిలుస్తుంది అని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు గ్రామంలో అర్హత కలిగి ఉండి ప్రభుత్వ ఫలాలు అందని వారు ఇంకెవరైనా ఉంటే మా దృష్టికి తీసుకు వస్తే మన ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిస్కారం చేసే విదంగా చర్యలు తీసుకుంటాం అని ఈ సందర్భంగా తెలియజెస్తున్నాము.. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కే.కృష్ణ, మహేందర్, పాండు, విజయ్, తేజ, శివ సిద్దు, సూరజిత్, శివ, రమేష్, పాండు, ప్రభాకర్, దయ్యాలా కుమార్, చింటూ రెడ్డి మరియు యువజన సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిచ్చిత్తర్ధము వేడుకల్లో పాల్గొన్న బి జె పి రాష్ట్ర నాయకుడు :దాసరి మల్లేశం



సూర్యాపేట జిల్లా పెనపహాడ్ మండల కేంద్రం లో సత్య గార్డెన్ ఫంక్షన్ హాల్లో జరిగిన మర్రికుంత బాల్తూ శ్రీనివాసు గారి కుమార్తె నిచ్చిత్తార్ధము వేడుకల్లో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం లో బి జె పి రాష్ట్ర నాయకుడు దాసరి మల్లేశం, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రామినేని భూలోకరావు,గడ్డిఅన్నారం బి జె పి డివిజన్ అధ్యక్షులు డి. జయప్రకాశ్, యల్ బి నగర్ పెరిక కుల సంఘము ప్రధాన కార్యదర్శి ఆరేపూరి సత్యం, దాచేపల్లి రవి యల్ బి నగర్(జర్నలిస్ట్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడాలని ప్రజావాణిలో ఫిర్యాదు

**అధికారులపై చర్యలు తీసుకోండి**

**తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు మచ్చ జంగయ్య,ఉపాధ్యక్షులు గంటీల వెంకటేష్**

రంగారెడ్డి జిల్లా నవంబర్ 03 : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం, ఆగపల్లి గ్రామపంచాయతీ శివారు నాగార్జునసాగర్ హైవే సమీపంలోని సర్వేనెంబర్ 191,187 లలో గల ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఏర్పాటు చేసిన ఓ ప్రైవేటు వెంచర్ యజమానిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షులు మచ్చ జంగయ్య,ఉపాధ్యక్షులు గంటీల వెంకటేష్ సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి కి ఫిర్యాదు చేసారు. గతంలో రెవెన్యూ అధికారులకు చాలా సార్లు ఫిర్యాదు చేసిన తూతూ మంత్రంగా రెండు రోజులు సర్వే చేసి ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి బోర్డు నాటించారు. ప్రభుత్వ అధికారులను కాదని వెంచర్ నిర్వాహకులు బోర్డుని అక్కడ నుంచి తీసివేయడంతో ఎలాంటి చర్యలు తీసుకోకుండా స్థానిక రెవిన్యూ అధికారులు వెంచర్ యాజమాన్యంతో కుమ్మక్కై ప్రభుత్వ భూమి కబ్జా చేస్తున్న ఏం మాత్రం పట్టించుకోకుండా ప్రభుత్వ భూమిని కాపాడకుండా వెంచర్ యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని,ప్రభుత్వ భూమిలో నుండి రోడ్డు నిర్మాణానికి సహకరించిన అధికారులపై శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రస్తుతం కబ్జాకు గురైన భూమి విలువ మార్కెట్ రేటు ఒక ఎకరం రూ.4 కోట్ల వరకు ఉంటుందని విలువైన భూమిని కాపాడడంలో విఫలమైన స్థానిక అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.లేని యెడల మంచాల మండల తహసీల్దార్ కార్యాలయం దగ్గర న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అన్నారు.

# పార్క్ అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా నవంబర్ 3 : హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, కాలనీవాసులతో కలిసి పార్క్ అభివృద్ధి పనులను ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో భాగంగా బోర్ నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్, మాట్లాడుతూ కాలనీలోని ప్రజల ఆరోగ్యకరమైన వాతావరణం కోసం పార్క్ అభివృద్ధి అత్యంత అవసరమని, పచ్చదనం పెంపుదలతో పాటు పిల్లలు ఆడుకునే సదుపాయాలు, పెద్దవారికి విశ్రాంతి స్థలాలు, వాకింగ్ ట్రాక్, కూర్చునే బెంచీలు, లైటింగ్ వంటి సౌకర్యాలతో ఈ పార్క్ ను ఆధునికంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అదేవిధంగా కాలనీలో తాగునీటి సమస్యలు, డ్రైనేజ్ సమస్యలు, %ఎష% రోడ్ సమస్యలను వంటి ప్రజల అభ్యర్థనలను కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. హయత్ నగర్ డివిజన్ ను ఆదర్శంగా మలచే దిశగా కృషి కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ, సూర్య నగర్ కాలనీ ఈస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఐతగోని యాదగిరి గౌడ్, జనరల్ సెక్రెటరీ: యాదగిరి రెడ్డి, సభ్యులు యాదగిరాచారి, దశరథ రెడ్డి, రాజా వర్దన్ రెడ్డి, దశమంతరావు, అమృతా రెడ్డి, సుధాకర్ రెడ్డి, మల్లారెడ్డి మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల మీర్జాగూడ బస్సు రోడ్డు ప్రమాద ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరం

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి**

**వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నా**

**రంగారెడ్డి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



రంగారెడ్డి జిల్లా నవంబర్3 చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద రోడ్డు బస్సు రోడ్డు ప్రమాద ఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని, ఈ ప్రమాదంలో 21 మంది ప్రయాణికులు చనిపోవడం అత్యంత బాధాకరమైన విషయం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బస్సు ప్రయాణికులపై టిప్పర్ లో ఉన్న కంకర పడిపోవడంతో 21 మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయిన తీవ్ర విషాద ఘటన కలిచివేసిందని, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. మృతుల కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వానికి విన్నవించారు. ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉండాలని ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## త్వరలో ఆంధ్ర కేసరి నగర్ కాలనీవాసుల సమస్యలు తీరుతాయి

**బి ఎన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**



రంగారెడ్డి జిల్లా నవంబర్ 3 సోమవారం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఆంధ్ర కేసరి నగర్ కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, జిహెచ్ఎంసి మరియు జలమండలి అధికారులతో కలిసి కాలనీలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ త్వరలోనే కాలనీలోని రోడ్లు, పార్క్ అభివృద్ధి, కమ్యూనిటీ హాల్ నిర్మాణం మరియు నూతన భూగర్భ డ్రైనేజ్ సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడుతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం %జుజు% రమేష్ బాబు, జిహెచ్ఎంసి %బాజా% విజయలక్ష్మి జలమండలి డిజిఎం రాజగోపాల్, ఇంజనీరింగ్ విభాగం %ఐజు% దామోదర్ రావు, జలమండలి మేనేజర్ భవ్య, జిహెచ్ఎంసి %బూా% సోమేశ్, శానిటేషన్ %బూా% అజీమ్ ఉద్దీన్జ,వాన్ యాదయ్య %బాఖీూా% ప్రకాష్ రెడ్డి మరియు కాలనీ అధ్యక్షులు %వూా%. రవిశంకర్, ప్రధాన కార్యదర్శి %ో% శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సత్యమూర్తి,జాయింట్ సెక్రటరీ నీలకంఠేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు అశోక్, స్వతంత్రరావు, సుశీలా దేవి, మరియు కాలనీ పెద్దలు రంగారావు, సుబ్రహ్మణ్యం రెడ్డి, పెంటారెడ్డి, వెంకటేష్ యాదవ్, అరుణ్, ఎంకే దాస్, ప్రేమ్ కుమార్ మరియు తదితరులు ఉన్నారు.

## చేవెళ్ల సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదంపై కాంగ్రెస్ నేత కాంటెస్టెడ్ సర్పంచ్ బండ రాజు తీవ్ర దిగ్భ్రాంతి

చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద తెల్లవారు జామున ఆర్టీసీ బస్సును టిప్పర్ ఢీకొన్న ఘటనలో 21 మంది దుర్మరణం పాలైన దుర్ఘటనపై మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కాంటెస్టెడ్ సర్పంచ్ కొలనుగూడ బండ రాజు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఈ ప్రమాదంపై విచారం వ్యక్తం చేసిన ఆయన,భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.మృతుల కుటుంబాలకు మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలుపుతూ,గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థించారు అని బండ రాజు తెలిపారు.



## సిఐటియు రంగారెడ్డి జిల్లా 4వ మహాసభలను విజయవంతం చేయండి

**డి.కిషన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు**




రంగారెడ్డి జిల్లా నవంబర్ 3: నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలో ఉన్న బి ఎం పి ఎస్ (భారత్ మోటార్స్ పార్సెల్ సర్వీస్, సిఐటియు అనుబంధ యూనియన్) కార్మికులతో కలిసి మహాసభల ,"గోడ పత్రిక" ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి కిషన్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి అనేక రంగాల కార్మికుల సమస్యలపై ఇప్పటికే సిఐటియు అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తూ వారి హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. కార్మిక వర్గ రథసారథి సిఐటియు జిల్లా నాలుగవ మహాసభలను విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. నవంబర్ 10, 11 తేదీలలో సిఐటియు రంగారెడ్డి జిల్లా మహాసభలు జిల్లాలో ప్రధాన పారిశ్రామిక ప్రాంతమైన కాటేదాన్ ప్రాంతంలో నిర్వహించబోతున్నామని ఈ మహాసభల మొదటి రోజైన నవంబర్ 10వ తేదీన వేలాది మంది కార్మికులతో భారీ బహిరంగ సభను కాటేదాన్ చౌరస్తాలో స్వప్న థియేటర్ ఎదురుగా నిర్వహించబోతున్నామని అన్నారు. ఈ బహిరంగ సభ, మహాసభలకు ముఖ్య అతిథులుగా సిఐటియు అఖిల భారత, రాష్ట్ర నాయకత్వం హాజరై నేటి కార్మికుల స్థితిగతులపై వారు పని ప్రదేశాల్లో, నివాస ప్రాంతాల్లో నిత్యం ఎదుర్కొంటున్న పరిస్థితుల మీద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల మీద నిర్దిష్టమైన చర్చలు జరుపుతారని కార్మికుల హక్కుల పరిష్కారం కోసం మహాసభల్లో అనేక తీర్మానాలు రూపొందిస్తామని అన్నారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా, షెడ్యూల్ ఎంప్లాయ్మెంట్ లో కార్మికులకు ఉపయోగపడే కొత్త జీవుల పునరుద్ధరణ కార్మిక చట్టాల అమలు తదితర అంశాలపై ఈ మహాసభలలో చర్చించి ఐక్య ఉద్యమాలు నిర్మించబోతామని అన్నారు. కనుక నేటి పరిస్థితుల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ సిఐటియు జిల్లా మహాసభలను జిల్లాలో ఉన్నటువంటి కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో సిఐటియు తుర్కయంజాల్ మున్సిపల్ నాయకులు యం సత్యనారాయణ బిఎంపిఎస్ కార్మిక సంఘం నాయకులు ఏం అంజయ్య బి యాకయ్య కే నాంపల్లి కే యాదయ్య కే యాదగిరి సిహెచ్ కుమార్ పీ పోతురాజు వేల్పుల కుమార్ కె రమేష్ ఎస్ మురళి వి సతీష్ కే సోమయ్య బి ఐలయ్య కోటిరెడ్డి టీ సత్యనారాయణ జై కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల మిర్జాగూడ బస్సు ప్రమాద ఘటన అత్యంత విషాదకరం

**పాలకుల నిర్లక్ష్యమే ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థుల్ని, పేద ప్రజల్ని బలి చేసింది**

**వరుస ప్రమాదాలు జరుగుతున్న పాలకులకు కనబడడం లేదా...?**

**బస్సు ప్రమాద ఘటనలో 24 మందికి పైగా మరణించడం చూస్తుంటే హృదయంచలిస్తుంది**


**మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి.. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి**

**ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ**

చేవెళ్ల మిర్జాగూడ బస్సు ప్రమాద ఘటన అత్యంత విషాదకరమైందని, రోడ్డు విస్తరణ పనులపై పాలకుల నిర్లక్ష్యమే ప్రజల ప్రాణాలను బలి తీసుకుందని, బస్సు ప్రమాదంలో 24 మందికి పైగా మరణించడం చాలామంది గాయాలపాలవ్వడం చూస్తుంటే హృదయం చలించిపోతుందని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని క్షతగాత్రులైన ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ డిమాండ్ చేశారు.చేవెళ్ల బస్సు ప్రమాద ఘటనకు సంబంధించి ఎమ్మార్పీఎస్ పరంగా దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, ఇదివరకు ప్రమాదాలు జరుగుతున్న, ప్రజల ప్రాణాలు పోతున్న పాలకుల పట్టింపులేని ధోరణి, తీవ్రమైన నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని మరలా ప్రమాదాలు జరగకుండా ఇప్పటికైనా ఆ రోడ్డు విస్తరణ పనులను తక్షణమే పూర్తిచేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ సంతాప ప్రకటన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంతో నిండు భవిష్యత్తు ఉన్న విద్యార్థులు, తమ కుటుంబ పోషణ కోసం శ్రమించే పేద వర్గాల ప్రజలు టిప్పర్ బస్సు ప్రమాదంలో మరణించడం బాధాకరమని అన్నారు. ఈ మరణాలకు పాలకులే బాధ్యత వహించాలని చనిపోయిన కుటుంబాల ఆత్మఘోషను చూసైనా కళ్ళు తెరవాలని మండిపడ్డారు.ఇదివరకే ఒక ప్రమాదంలో పదిమందికి పైగా ప్రాణాలు కోల్పోయారని నేడు మరల 24 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోవడమే కాకుండా చాలామంది తీవ్రమైన గాయాల పాలయ్యారని, ఇలా ఇంకా ఎంతమంది చనిపోవాలి..? అయినా ప్రభుత్వం స్పందించదా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, మరణించిన కుటుంబాలకు ఎక్స్గ్రేషియా ప్రకటించి అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామని, ఎంతో నిండు భవిష్యత్తుతున్న బిడ్డలతో పాటు ప్రజలు చనిపోవడం దురదృష్టకరమని భావిస్తూ భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పాలకుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ప్రజల కోసం ఎమ్మార్పీఎస్ ఆందోళన కొనసాగిస్తుందని, రోడ్డు విస్తరణ పనులతో పాటు బాధిత కుటుంబాలను ఆదుకునే అంతవరకు వారి పక్షాన పోరాడుతామని తెలిపారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక


## షారూఖ్ బర్త్ డే సెలబ్రేషన్స్‌లో కరణ్ చేసిన పనికి షాక్..

బాలీవుడ్ బాద్‌షా షారూఖ్ ఖాన్ 60వ పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. నవంబర్ 2న జరిగిన ఈ వేడుకలో ఆయన సన్నిహితులు, కుటుంబ సభ్యులు, సినీ ప్రముఖులు భారీగా హాజరయ్యారు. ఈ వేడుకను షారూఖ్ తన కుటుంబంతో కలిసి అలీబాగ్‌లోని తన విలాసవంతమైన ఫార్మ్‌హౌస్‌లో ఘనంగా నిర్వహించారు. పార్టీకి బాలీవుడ్ ప్రముఖులు హాజరై సందడి చేశారు. ముఖ్యంగా దర్శక-నిర్మాత కరణ్ జోహార్ తన చిలిపి చేష్టలతో అందరి దృష్టిని ఆకర్షించాడు. ఆయన నటి రాణీ ముఖర్జీ తో కలిసి తీసుకున్న ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆ ఫోటోలో కరణ్ తెల్లటి దుస్తుల్లో రాణీ ముఖర్జీ బుగ్గపై ప్రేమగా ముద్దు పెడుతుండగా, రాణీ నవ్వుతూ కెమెరాకు పోజిచ్చింది. ఫోటోలో షారూఖ్ కనిపించకపోయినా, ఆ వేదికలో నవ్వులు పూయించిన ఆ మోమెంట్ ఫ్యాన్స్‌కు ఆనందాన్ని ఇచ్చింది. పార్టీలో మరో హైలైట్ హీరోయిన్ అనన్య పాండే ప్రదర్శించిన అద్భుతమైన డ్యాన్స్ షో. గోల్డ్ హాల్టర్-నెక్ డ్రెస్‌లో సన్నజాజి తీగలా మెరిసిన అనన్య, తన డ్యాన్స్ మూవ్స్‌తో అందరినీ ఆకట్టుకుంది. చేతిలో డ్రింక్ పట్టుకుని ఎంజాయ్ చేస్తున్న ఆమె వీడియోలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. ఆమెను చూపిస్తూ కరణ్ జోహార్ సరదాగా "ఈ బాంబర్‌ను ఊహించాలా?" అంటూ కామెంట్ చేయడం నవ్వులు పూయించింది.



## వాస్తవ సంఘటనల ఆధారంగా..



నటుడు అజయ్ లీడ్‌రోల్ చేస్తున్న సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ 'ది బ్రెయిన్'. అశ్విన్ కామరాజ్ కొప్పాల దర్శకుడు. ఎండ్లూరి కళావతి నిర్మాత. చిత్తూరు జిల్లా పరిసర ప్రాంతాల్లో ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. దర్శకుడు మాట్లాడుతూ 'ప్రస్తుత సమాజంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని తయారు చేసుకున్న కథ ఇది. ఉత్కంఠను రేకెత్తించే సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నాం. అన్ని కార్యక్రమాలనూ పూర్తి చేసి త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం' అని చెప్పారు. తన్విక, బేబీ దాన్విత, అజయ్‌ఘోష్, శరత్ లోహిత్, జయచంద్రనాయుడు, రవి కాలే, జ్యోతి, ఆర్.కె.నాయుడు తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి మాటలు: పోతుగడ్డ ఉమాశంకర్, కెమెరా: యూఎస్ విజయ్, సంగీతం: ఎంఎల్ రాజా, నిర్మాణం: ఎండ్లూరి ఎంటర్‌టైన్మెంట్స్.

## నా కల చెదిరిపోయింది



ప్రేమలు, డ్యూడ్ విజయాలతో తెలుగులోనూ ఫాలోయింగ్‌ని సొంతం చేసుకున్నది మలయాళ మందారం మమితా బైజు. ప్రస్తుతం టాలీవుడ్ నిర్మాతలు ఈ అమ్మడి డేట్ల కోసం క్యూ కడుతున్నారట. అయితే.. నటనకు ఆస్కారమున్న పాత్రలకు మాత్రమే ఈ అందాలభామ ఓకే చెబుతున్నదట. ఇదిలావుంటే.. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది మమితా. 'మా నాన్నకు ఓ క్లీనిక్ ఉండేది. నేను ఆ క్లీనిక్‌కి వెళ్లినప్పుడల్లా.. అంతా నన్ను బేబీ డాక్టర్ అని పిలిచేవారు. వ్యాధి నయమైన వాళు నాన్నకు కృతజ్ఞతలు చెప్పడం చూసి గర్వించేదాన్ని. నాన్నలా నేనూ డాక్టర్ కావాలనుకునేదాన్ని. కానీ అనుకోకుండా సినిమాల్లోకొచ్చాను. నా కల చెదిరిపోయింది. 9వ తరగతి చదువుతున్న సమయంలో 'సర్వోపకారి బాలక్కాన్' సినిమాలో నటించే ఛాన్స్ వచ్చింది. ఆ చిత్రనిర్మాత నాన్న ఫ్రెండ్ కావడంతో, నటించమని ఫోర్స్ చేశారు. దాంతో నటించక తప్పలేదు. ఆ తర్వాత ఆడిషన్స్‌కి వెళ్లడం, స్టేజ్ ప్లేలు.. ఇలా నిదానంగా నటన అలవాటైపోయింది. ఇప్పుడు మేకప్ లేకుండా ఉండలేని పరిస్థితి.' అంటూ గతాన్ని నెమరు వేసుకున్నారు మమిత బైజు.

## థ్రిల్ ప్రాప్తిరస్తు

ప్రియదర్శి నటిస్తున్న రొమాంటిక్ కామెడీ మూవీ 'ప్రేమంటే'. '% అనేది ఉపశీర్షిక. ఆనంది కథానాయిక. సుమ కనకాల కీలక పాత్ర పోషిస్తున్నారు. నవనీత్ శ్రీరామ్ దర్శకుడు. పుస్కూర్ రామ్‌మోహన్‌రావు, జాన్వీ నారంగ్ నిర్మాతలు. రానా దగ్గుబాటి సమర్పకుడు. ఈ నెల 21న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఆదివారం ఈ సినిమా టీజర్‌ని మేకర్స్ విడుదల చేశారు. పళ్లైన కొత్తజంట జీవితంలోని సరదాలు, ప్రేమ, గిల్లికజ్జాల మేళవింపుగా టీజర్ సాగింది. సుమ కనకాల ఇందులో పోలీస్ హెడ్ కానిస్టేబుల్‌గా నటించారు. ఆమె ఎంట్రీతో కథ మలుపు తీసుకున్నట్టు టీజర్ చెబుతున్నది. సిట్యూవేషన్ హ్యూమర్‌తోపాటు మనసులకు హత్తుకునే ఎమోషన్స్‌ని ఈ టీజర్‌లో అద్భుతంగా ఆవిష్కరించారు. టీజర్‌ను మించి సినిమా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి మాటలు: కార్తీక్ తుపురాణి, రాజ్‌కుమార్, కెమెరా: విశ్వనాథరెడ్డి, సంగీతం: లియోన్ జేమ్స్, సహనిర్మాత: ఆదిత్య మేరుగు, నిర్మాణం: ఎస్‌వీసీఎల్ఎల్‌పీ, స్పిరిట్ మీడియా.



## గెలుపు తలుపు దొరుకు వరకు దిగులు పడకురా..

కన్నడ అగ్ర నటులు శివరాజ్‌కుమార్, ఉపేంద్ర, రాజ్ బి.శెట్టి ప్రధాన పాత్రధారులుగా రూపొందుతున్న విభిన్న కథాచిత్రం '45 ది మూవీ'. అర్జున్ జన్య దర్శకుడు. ఉమా రమేశ్‌రెడ్డి, ఎం.రమేశ్‌రెడ్డి నిర్మాతలు. కన్నడంలో రూపొందుతున్న ఈ పాన్‌ఇండియా చిత్రం తెలుగులోనూ అదే పేరుతో విడుదల కానున్నది. చిత్ర నిర్మాణం తుది దశకు చేరుకున్నది. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న సినిమాను విడుదల చేయనున్నారు. ప్రచారంలో భాగంగా ఈసినిమా నుంచి ఓ పాటను మేకర్స్ విడుదల చేశారు. 'గెలుపు తలుపు దొరుకు వరకు దిగులు పడకురా..' అంటూ సాగే ఈ క్రేజీ సాంగ్‌ని రోల్ రైడా రాసి, వినాయక్‌తో కలిసి ఆలపించారు. జానీ మాస్టర్ నృత్య రీతుల్ని సమకూర్చారు. ఓ వైవిధ్యమైన వాతావరణంలో ఈ పాట చిత్రీకరణ జరిగినట్టు తెలుస్తున్నది. శివరాజ్‌కుమార్, ఉపేంద్ర, రాజ్.బి శెట్టి ఈ పాటలో క్రేజీగా కనిపించారు. ఈ చిత్రానికి మాటలు: అనిల్‌కుమార్,





## కొత్త సినిమా షురూ

చాందినీ చౌదరి, సుశాంత్ యాష్కీ ప్రధాన పాత్రధారులుగా, వికాస్ దర్శకత్వంలో సృజన గోపాల్ నిర్మిస్తున్న చిత్రం ఆదివారం హైదరాబాద్‌లో మొదలైంది. ముహూర్తపు సన్నివేశానికి దర్శకుడు, నటుడు తరుణ్‌భాస్కర్ క్లాప్ కొట్టి చిత్ర బృందానికి శు భాకాంక్షలు అందించారు. నిర్మాత మాట్లాడుతూ 'సైన్స్ ఫిక్షన్‌తో కూడిన డార్క్ కామెడీ జానర్‌లో ఈ సినిమా రూపొందిస్తున్నాం. ఇందులో సూపర్ నాచురల్ ఎలిమెంట్స్ కూడా ఉంటాయి. ఆడియన్స్‌కి కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే కథ ఇది. ఈ సినిమా ద్వారా ఎవరూ ఊహించని ఓ సూపర్‌హీరోని పరిచయం చేస్తున్నాం. ఈ నెల చివరి వారం నుంచి హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభిస్తాం.' అని తెలిపారు. జీవన్‌కుమార్, అజయ్ ఘోష్ కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: జితిన్, సంగీతం: పవన్, నిర్మాణం: సహచారి క్రియేషన్స్.

# ప్రతి ఒక్కరు భాద్యతగా కృషి చేస్తూ జిల్లాను విద్యలో అగ్ర స్థానంలో ఉంచేలా చూడాలి





## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్

**అక్షరకలం సూర్యాపేట**

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశం మందిరంలో జిల్లా విద్యా శాఖ అధికారులు,ఎం ఈ ఓ లు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లతో ఆయన సమావేశం నిర్వహించారు.పాఠశాలలో ప్రతిరోజు ఫుడ్ టెస్టింగ్ రిజిస్టర్ లో నమోదు చేయాలని ఎంఈఓ లు,కాంప్లెక్స్ మాస్టర్లు క్షేత్రస్థాయి పర్యటన చేసినప్పుడు కచ్చితంగా రిజిస్టర్ను పరిశీలించాలని ఆదేశించారు. పాఠశాలలో బియ్యం నిలువ చేసేటప్పుడు నేల మీద కాకుండా తేమ లేకుండా కొంచెం ఎత్తులో నిలువ చేయాలని అన్నారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంలో బియ్యం,కూరగాయలు,వంట సామాగ్రిలో నాణ్యత పాటిస్తూ వారికి మెరుగైన పోషకాహారం అందించాలని,మధ్యాహ్న భోజనాలు ఇకనుంచి అధికారులచే ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని ఎక్కడైనా మధ్యాహ్నం భోజనం లో తప్పులు దొర్లితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. పాఠశాలలో కరెంటు మీటర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని,ప్రతి తరగతి లో లైట్స్,ఫాన్స్,ఎలక్ట్రిసిటి పనులు చేపట్టాలని కిచెన్ షెడ్స్,,టాయిలెట్స్, నీటి టాప్ కనెక్షన్స్ ఏమైనా కొత్త ప్రతిపాదనలు అలాగే మరమ్మతులు కు ప్రతిపాదనలు శనివారం లోపు పంపించాలని, పీ ఎం పోషన్ పథకం ద్వారా ఎల్ పీ జి కనెక్షన్స్ ఇవ్వటం జరుగుతుందని, తెలిపారు. ప్రత్యేక పిల్లల కోసంభవిత కేంద్రాల నిర్మాణం,
కే జి బి వి, మోడల్ స్కూల్ లో మరమ్మత్తులు, పెండింగ్ లో ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రమాధాకర స్థితి లో ఉన్న భవనాలను వెంటనే ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలలో తరగతి గదులల్లో భోదించాలని ఆదేశించారు. జిల్లాలో 8 జీరో నమోదు అయినా పాఠశాలను పునః ప్రారంభించటం జరిగిందని, ఇంకా జీరో నమోదు స్కూల్లు ఉన్న గ్రామాల్లో అధికారులు పర్యటించి అంగన్వాడీ టీచర్లు,పంచాయతీ సెక్రటరీ, గ్రామ పెద్దలు,సూపర్వైజర్లు అందరూ గ్రామంలో పర్యటించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలు బలోపేతం లో భాగంగా విద్యార్థులుఅంగన్వాడీ నుండి ప్రైమరి స్కూల్ కు అక్కడి నుండి హై స్కూల్ కు తర్వాత కేజీబివి, మోడల్ స్కూల్ కు వెళ్లేలా అలాగే కే జిబీవి లలో,,మోడల్ స్కూల్ లో 100% నమోదు అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మీ అందరి కృషితో జిల్లా అన్ని సూచికలలో చాలా మెరుగ్గా ముందంజలో ఉన్నామని ఇలాగే ముందుకు వెళ్లాలని సూచించారు. ఖాన్ ఆకాడమీ, ఫిజిక్స్ వాలా ఎలా ఇంకా మెరుగ్గా ఉపయోగించి విద్యార్థులను తీర్చిదిద్దాలో ఎంఈవోలు ఉపాధ్యాయులు ఆలోచించి చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రైవేట్ స్కూల్లో కల్పించే సౌకర్యాలు అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా కల్పిస్తామని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థినిలు సమస్య వస్తే ఎవరికి చెప్పాలో తెలియక చాలా ఇబ్బంది పడుతున్నారని అందుకే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా బాలిక చైతన్యం కార్యక్రమాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ,మహిళా టీచర్లు,షీ టీమ్స్, వైద్య ఆరోగ్యశాఖ వారిచే, నిర్వహించాలని, తద్వారా విద్యార్థినీలకు భద్రత, ఆరోగ్యం, పరిశుభ్రత లాంటి తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.పాఠశాలలో ఏమైనా ఉపయోగించని గదులలో ఉంటే వాటిని రీడింగ్ రూములుగా తయారు చేయాలని తెలిపారు. కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, ఎంఈఓ లు విద్యార్థులు పాఠశాలకు ఆబ్సెంట్ కాకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తొమ్మిదో తరగతి, పదో తరగతిల విద్యార్థులకు ప్రణాళికతో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని వారిచే టెస్ట్ పేపర్స్ ప్రాక్టీస్ చేపించాలని తద్వారా వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, కోఆర్డినేటర్లు జనార్దన్, శ్రావణ్,రాంబాబు, పూలన్, డి ఈ రమేష్, ఏ ఈ ఓబులేసు,ఎం ఈ ఓ లు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరైనారు.

# 42% బీసీ రిజర్వేషన్లు అమలు చేసి నైన్త్ షెడ్యూల్లో చేర్చకపోతే తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలను అడ్డుకుంటాం



**అక్షర కలం/ నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్,03.**

తెలంగాణ రాష్ట్రంలో 50% పైబడి ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రత్యేక చట్టం ద్వారా అమలు చేసి 9వ షెడ్యూల్లో చేర్చి రక్షణ కల్పించకపోతే తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలను అడ్డుకుంటామని మరికల్ మండల బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు కస్తుల ఆంజనేయులు ముదిరాజు , సి హెచ్ నరేష్ మహారాజ్ ధన్వాడ ఎంఆర్ఒ వినతి పత్రంతో డిమాండ్ చేశారు, కాంగ్రెస్,బిజెపి, బిఆర్ఎస్ అగ్రవర్ణ పార్టీలు బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వకుండా కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు బీసీలకు స్థానిక ఎన్నికలలో 42% రిజర్వేషన్లతో పాటు విద్యలోనూ ఉపాధిలోను 42 శాతం రిజర్వేషన్లకు చట్టం చేసి ఆ చట్ట రక్షణకై 9వ షెడ్యూల్లో చేర్చాలని బీసీ ఎస్సీ ఎస్టీ - జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ సంయుక్తంగా ఆధ్వర్యంలో ధన్వాడ మండల అధికారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కో కన్వీనర్ నరేష్ ముదిరాజు ,బిసి ఐక్యవేదిక నాయకులు సీతారాం ముదిరాజు , దుంప రాజు ముదిరాజు జిల్లా నాయకులు మరియు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు పొర్ల డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎండ వచ్చిన తర్వాత పత్తిని తెంపాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### పత్తి కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**అక్ష కలం: నల్లగొండ జిల్లా ప్రతినిధి, నవంబర్, 3**

పత్తి రైతులు ఎండ వచ్చిన తర్వాత పత్తిని తెంపాలని అప్పుడే తేమ ఎక్కువగా లేకుండా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సోమవారం ఆమె నల్గొండ జిల్లా, మునుగోడు, మర్రిగూడ లలో సిసిఐ ద్వారా ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సరైన తేమ శాతం 8 నుండి 12 మధ్య వచ్చిన వెంటనే సి సి ఐ అధికారులు పత్తిని కొనుగోలు చేయాలని కోరారు. రైతులు ఉదయం పూట కాకుండా ఎండ వచ్చిన తర్వాత పత్తిని తెంపాలని, ముఖ్యంగా చలికాలం ఉదయం సమయంలో మంచు వల్ల తేమ ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, అలా కాకుండా ఎండ వచ్చిన తర్వాత పత్తిని తీసినట్లైతే తేమ తక్కువగా ఉంటుందని తెలిపారు. మిల్లులలో సరైన స్థలం ఉన్నట్లయితే ఒకటి లేదా రెండు రోజులు పత్తిని మిల్లులో ఉంచుకునేందుకు అవకాశం కల్పించాలని ఆమె మిల్లు యాజమాన్యానికి సూచించారు. మంచు కురుస్తున్నందున పత్తిని ఆరబెట్టుకొని పూర్తిగా ఎండిన తర్వాతే కొనుగోలు కేంద్రాలను తీసుకురావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. చందూర్ ఆర్డీవో శ్రీదేవి, సిసిఐ అధికారులు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

**అక్షరకలం నల్లగొండ**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత



అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.

# ఎస్టి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కళ్యాణి సస్పెండ్

**అక్షరకలం: నల్లగొండ జిల్లా ప్రతినిధి, నవంబర్,3**

దేవరకొండ ఎస్టి బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కళ్యాణిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 31వ తేదీ శుక్రవారం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని ప్రిన్సిపల్, ఉపాధ్యాయుల వేధింపులు భరించలేక పాఠశాలలో డెటాల్ సేవించి ఆత్మహత్యాయత్నం చేసింది. తన కూతురు ఆత్మహత్యాయత్నం చేసుకోవడానికి ప్రిన్సిపల్, ఇద్దరు ఉపాధ్యాయులు కారణమని విద్యార్థిని తల్లి మీడియా ఎదుట ఆరోపించింది. వారి ముగ్గురిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మీడియాకు ప్రకటన విడుదల చేసింది. బాలిక ఆత్మహత్యాయత్నానికి గల కారణాలపై దేవరకొండ తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలిక మాధవిని అడిగి తెలుసుకున్నారు. బాలిక ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటనను సీరియస్ గా పరిగణించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయులు విజయలక్ష్మి, అమృతలపై శాఖా పరమైన విచారణ చర్యలు తీసుకుంటారని సమాచారం. కాగా సోమవారం సాయంత్రం ఆర్సిఓ బలరాం దేవరకొండ పాఠశాలకు వచ్చి విద్యార్థులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పిల్లలు ఆందోళన చెందాల్సిన పనిలేదని ధైర్యం చెప్పారని సమాచారం.

# జోగి దంపతులను కస్టడీకి ఇవ్వండి

### పిటిషన్ దాఖలు చేసిన ఎక్సైజ్ శాఖ

**అమరావతి, అక్షరకలం**

నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేశ్‌ను తమ కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఏపీ ఎక్సైజ్‌శాఖ పిటిషన్ దాఖలు చేసింది. జోగి రమేశ్‌తోపాటు ఆయన సోదరుడు రామును 10 రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరింది. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఇదే కేసులో అద్దేపల్లి సోదరులను ఎక్సైజ్ శాఖ రెండోసారి కస్టడీకి కోరింది. ఈ పిటిషన్‌పై విచారణ ఈ నెల 6కి వాయిదా పడింది. నకిలీ మద్యం కేసులో అరెస్టయిన మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేశ్, ఆయన సోదరుడు రాముకు న్యాయస్థానం ఈ నెల 13 వరకు రిమాండ్ విధించిన నేపథ్యంలో వారిద్దర్నీ విజయవాడ జైలు నుంచి నెల్లూరు జైలుకు తరలించిన సంగతి తెలిసిందే. ఆదివారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో జోగి రమేశ్‌ను అరెస్టు చేసిన సిట్ అధికారులు.. తూర్పు ఎక్సైజ్‌శాఖ కార్యాలయంలో సుమారు 12 గంటలపాటు విచారించారు. ఆయనతోపాటు ఆయన సోదరుడు రాముని వేర్వేరుగా, కలిపి ప్రశ్నించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు జనార్దనరావుతో సంబంధాలపై ఆరా తీశారు. వైద్య పరీక్షల అనంతరం ఎక్సైజ్‌శాఖ అధికారులు, పోలీసులు ఆయన్ను న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టారు. అర్ధరాత్రి దాటిన తర్వాత వాదనలు ప్రారంభమయ్యాయి. న్యాయమూర్తి తెల్లవారుజామున 5 గంటలకు రిమాండ్ విధిస్తూ తీర్పు వెలువరించారు.

# ఆదిలాబాద్ విమనాశ్రయంలో పురోగతి

**హైదరాబాద్, అక్షరకలం**

ఆదిలాబాద్‌లో విమానాశ్రయం కోసం భూసేకరణకు ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. ఎయిర్ పోర్టు కోసం భూసేకరణ చేయాలని ఆదేశించింది. ఆదిలాబాద్‌లో 700 ఎకరాలు సేకరించాలని కలెక్టర్‌ను ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు ప్రభుత్వం ఆమోదించింది. కేంద్రవిమాన యాన సంస్థ కూడా మొగ్గుచూపింది. రాష్ట్రంలోని వరంగల్, ఆదిలాబాద్‌లలో బ్రౌన్‌ఫీల్డ్ విమానాశ్రయాలను రానున్న రెండేళ్లలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. భూసేకరణకు సంబంధించిన అన్ని పక్రియలు పూర్తి కాగానే పనులు ప్రారంభించడానికి ఏఏఐ సిద్ధమవుతోంది. ఇప్పటికే వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయ అభివృద్ధికి కావాల్సిన భూసేకరణ పూర్తి కావొచ్చింది. ఇక్కడ అవసరమైన 253 ఎకరాల భూసేకరణకు రూ.205 కోట్లను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది.

# విద్యార్థినులపై పరోఫెర్ వేధింపులు

### గుట్టుచప్పుడు కాకుండా రాజీయత్నాలు

### విషయం తెలియడంతో విద్యార్థి సంఘాల ఆందోళన

**తిరుపతి, అక్షరకలం**

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో విద్యార్థినులపై ప్రొఫెసర్ వేధింపుల ఘటన కలకలం రేపింది. ఈ ఘటనపై రాజీ వ్యవహారాలు సాగడంతో విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి. వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో కొంత ఉద్రిక్తత నెలకొంది. సైకాలజీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ విశ్వనాథ రెడ్డి విద్యార్థినుల్ని వేధిస్తున్నారని, సీనియర్ విద్యార్థులతో ర్యాగింగ్ చేయిస్తున్నట్లు నలుగురు విద్యార్థినులు రిజిస్ట్రార్ భూపతి నాయుడుకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని గుట్టుచప్పుడు కాకుండా పరిష్కరించేందుకు మహిళా హాస్టల్ వార్డెన్లను పిలిపించి రాజీ ప్రయత్నం చేస్తున్నట్లు ప్రచారం జరగడంతో విద్యార్థి సంఘాల నేతలు రిజిస్ట్రార్ కార్యాలయానికి చేరుకొని ఆందోళనకు దిగారు. రెక్టార్ అప్పారావు బాధిత విద్యార్థినుల్ని తన ఛాంబర్‌కు పిలిపించి ప్రొఫెసర్ విశ్వనాథ రెడ్డితో రాజీ చేయించేందుకు ప్రయత్నించారన్న సమాచారం పై విద్యార్థి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెక్టార్ ఛాంబర్ తలుపులు పగులగొట్టి లోపలికి దూసుకెళ్లారు. అనంతరం రిజిస్ట్రార్, రెక్టార్‌లు విద్యార్థి సంఘాల నేతలతో సమావేశమై చర్చించారు. సీనియర్ విద్యార్థులను సస్పెండ్ చేస్తూ తక్షణ చర్యలు చేపట్టారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య నరసింగరావు దిల్లీలో ఉన్నందున రిజిస్ట్రార్ ఆయనతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రొఫెసర్‌పై విచారణ కమిటీ ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై ఎస్పీకి సైతం ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. వీసీ బుధవారం తిరిగి వచ్చిన తర్వాత కమిటీ ఏర్పాటు చేసి ప్రొఫెసర్ విశ్వనాథ రెడ్డిని సస్పెండ్ చేస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థి సంఘాలు ఆందోళనను విరమించాయి. ఈ ఆందోళన సమయంలో పోలీసులతో జరిగిన తోపులాటలో పలువురు విద్యార్థి నేతలు గాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ, ఎన్ఎల్ఎస్ఏ, జీఎన్ఎస్, జేబీఎస్ఎఫ్ నాయకులు రవి, అక్బర్, అశోక్, వినోద్, చలపతి, జెన్నె మల్లికార్జున, సుందర్ రాజు, శివశంకర్ నాయక్, తిరుమలేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీకమాసంలో ఆలయాలకు భక్తుల రద్దీ

### కార్తీక పౌర్ణమితో పెరగనున్న భక్తుల తాకిడి

### తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటి సిఎం సూచన

### కాకినాడ జిల్లా పరిధిలో ఆలయాలపై సూచనలు

**అమరావతి అక్షరకలం**

పవిత్రమైన కార్తిక మాసం సందర్భంగా ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ పెరిగిన నేపథ్యంలో కాకినాడ జిల్లా పరిధిలోని ప్రముఖ క్షేత్రాల్లో భక్తుల భద్రత, సౌకర్యాల కల్పనపై యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు. ఇటీవలి శ్రీకాఉళం ఘటన నేపథ్యంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆయా ఆలయాల్లో రద్దీకి అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. క్యూ లైన్ల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణ, భద్రతాపరమైన అంశాలపై అధికారులు సమన్వయంతో తగిన చర్యలు చేపట్టాలన్నారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీతోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులకు పుణ్య క్షేత్రాలు, దేవాలయాల్లో ఏర్పాట్లపై పవన్ దిశానిర్దేశం చేశారు. కాశీబుగ్గలో తొక్కిసలాట ఘటన నేపథ్యంలో దేవాదాయ శాఖ ఆలయాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రసిద్ధ క్షేత్రాలతోపాటు ప్రైవేట్ వ్యక్తులు, సంస్థల నిర్వహణలో ఎన్ని ఆలయాలు ఉన్నాయో దేవాదాయ శాఖ అధికారులు నివేదిక సిద్ధం చేసి జిల్లా కలెక్టర్, ఎస్పీలకు తక్షణమే అందజేయాలని అన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ ప్రాంగణంలో క్యూలైన్ల నిర్వహణ ఉండాలి. క్యూ లైన్లపైనా, ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల రద్దీకి తగిన విధంగా తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం, చెత్త పేరుకుపోకుండా పారిశుద్ధ్య నిర్వహణను స్థానిక సంస్థల యంత్రాంగం చేపట్టాలన్నారు. భక్తుల రద్దీని బట్టి ఏపీఎస్ ఆర్టీసీ సంస్థ బస్సులు నడపాలి. రద్దీ సమయాల్లో ఆయా క్షేత్రాల మీదుగా వెళ్లే జాతీయ రహదారులపై వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తూ ప్రమాదాలకు తావులేకుండా తగిన చర్యలు తీసుకోవాలి. రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో ఆలయాల వద్ద మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. కాకినాడ జిల్లా పరిధిలో ప్రముఖ క్షేత్రాలైన సామర్లకోట కుమార భీమేశ్వరస్వామి ఆలయం, పిఠాపురం శ్రీ పాద గయ, అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి ఆలయాలతోపాటు పలు ప్రధాన ఆలయాల్లో కార్తీక మాసంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఆయా ఆలయాల్లోనూ భక్తుల రద్దీ విషయమై పర్యవేక్షణ చేయాలి.

# శీతాకాలం.."వసతి" ఎంత భద్రం.?

### జాగ్రత్తలతోనే హాస్టల్ విద్యార్థులకు ఆరోగ్యం

### అధికారులు, సిబ్బంది చొరవే కీలకం

### నల్లగొండ జిల్లాలో 149 వసతి గృహాలు, 45 గురుకులాలు

### వసతి పొందుతూ, విద్యనభ్యసిస్తున్నది 43 వేలకు పైగా మంది విద్యార్థులు

అక్షర కలం: నల్లగొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 3



చలికాలం ప్రారంభమైంది. ఇళ్లలో ఉండే చిన్నారులను తల్లిదండ్రులు సంరక్షించుకుంటారు. మరి, వసతి గృహాల్లోని పిల్లల పరిస్థితి ఏంటీ ? ప్రభుత్వం, అధికారులు, వసతిగృహ సిబ్బందే వారికి ఆధారం. వీరు పకడ్బందీగా పర్యవేక్షిస్తూ జాగ్రత్తలు తీసుకుంటేనే చిన్నారులకు ఆరోగ్య భద్రత సాధ్యమవుతుంది. ప్రధానంగా చలికాలంలో పిల్లలకు జలుబు, దగ్గు, ఫ్లూ తదితర ఆరోగ్య సమస్యలు వెంటాడుతాయి. వాటి నుంచి హాస్టల్లు, గురుకులాల విద్యార్థులను కాపాడటానికి సంబంధిత అధికారులే ప్రత్యేక చొరవ తీసుకోవాల్సి ఉంటుంది.

#### ఆహారం, వ్యాయామం..

పిల్లలకు చల్లని పదార్థాలు కాకుండా పోషకాలతో కూడిన, తాజాగా వండిన వేడి ఆహార పదార్థాలు అందించాలి. ఉదయం, సాయంత్రం వ్యాయామం చేయించాలి. గదుల్లోనే వినోదభరితమైన ఆటలు ఆడించాలి. ఉదయం సూర్యోదయ సమయంలో సూర్యరశ్మి తగిలేలా విద్యార్థులను కొంత సమయం బయట ఉండనీయాలి.

#### వెచ్చని దుస్తులు...

వసతిగృహంలో ఉండే విద్యార్థులకుఏటా ప్రభుత్వం దుప్పట్లు, స్వెట్టర్లు, తల, చేతి తొడుగులు జాప్యం చేయకుండా అందించాలి. చలికాలంలో వెచ్చదనం కోసం విషపురుగుల సంచారం ఎక్కువగా ఉంటుంది. విద్యార్థులకు పడకలు ఏర్పాటు చేసి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. గ్లీజర్లతో తప్పనిసరిగా విద్యార్థుల స్నానానికి వేడి నీరు అందించాలి. తాగడానికి కూడా గోరువెచ్చని నీరు సరఫరా చేయడం మంచిది.

#### పరిసరాలు, భవనం...

ఇంతకాలం వర్షాలతో వసతిగృహం పరిసరాల్లో పిచ్చిమొక్కలు, గడ్డి పెరిగి ఉంటాయి. వాటిని శుభ్రం చేయించాలి. ప్రహరీలు, భవనాలకు మరమ్మతులు చేయించాలి. విరిగిన తలుపులు, కిటికీలు తొలగించాలి. వాటి స్థానంలో కొత్తవి బిగించాలి.

#### ఆరోగ్య సంరక్షణ...

వసతిగృహాల్లో ఏఎన్ఎం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. దీంతో పాటు తరచూ వైద్యశిబిరాలు నిర్వహించి, అవసరమైన చర్యలు చేపట్టాలి. పరిసరాల శు భ్రతతో పాటు వ్యక్తిగత పరిశు భ్రత పాటించేలా జాగ్రత్తలు అవసరం.

#### జిల్లాలో వసతి గృహాలు, గురుకులాలు...

నల్లగొండ జిల్లాలో 60 ఎస్సీ హాస్టల్లు ఉండగా అందులో 4584 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. బీసీ హాస్టల్లకు సంబంధించి 46 వసతి గృహాలు ఉండగా 4800 మంది విద్యార్థులు, ఎస్టి హాస్టల్లు 43 ఉండగా 7574 మంది వసతి పొందుతున్నారు. ఇక గురుకులాల విషయానికి వస్తే నల్లగొండ జిల్లాలో ఎస్సీ గురుకులాలు 12 ఉండగా అందులో 7780 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. బీసీ గురుకులాలు 17 ఉండగా అందులో సుమారు 10370 మంది విద్యార్థులు, 10 ఎస్టి గురుకులాలకు ఉండగా అందులో సుమారు 5000 మంది విద్యార్థులు, మైనార్టీ గురుకులాలకు సంబంధించి నల్లగొండ జిల్లాలో 6 గురుకులాలు ఉండగా సుమారు 3200 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మందమర్రి నవంబర్ 03 అక్షర కలం :-

మందమర్రి పట్టణంలోని శ్రీరాఘవేంద్ర హైస్కూల్ 96- 97 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం శ్రీకృష్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా రాఘవేంద్ర హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటరసయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకొని గత తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థుల కలయిక ఒక మధుర జ్ఞాపకమనీ తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ చిన్ననాటి తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. రాఘవేంద్ర పాఠశాల లో చదివిన పూర్వ విద్యార్థి నేరెళ్ల వెంకటేష్ ఆటో కార్మిక సేవా ఫౌండేషన్ నెలకొల్పి నిరుపేదలకు కుటుంబాలకు చేస్తున్న కార్యక్రమాలను గుర్తించి రాఘవేంద్ర హై స్కూల్ వైస్ ప్రిన్సిపల్ శంకర్, టీచర్స్ శ్రీలక్ష్మి, భారతి, కుమార్, శ్రీదేవి, సత్య, మధు, సాగర్, ఆటో కార్మిక సేవ ఫౌండేషన్ చైర్మన్ నేరెళ్ల వెంకటేష్ ని ఘనంగా శాలువతో సన్మానించారు.

## చిట్యాలలో ట్రాఫిక్ జామ్ అయ్యే ప్రాంతాన్ని పరిశీలించిన ఎస్పీ శరత్చంద్ర పవార్

### ట్రాఫిక్ జామ్ కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి అని అధికారులకు ఆదేశం






చిట్యాల : (నవంబర్ 3) అక్షర కలం,

నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి 65 పై ఉన్న రైల్వే బ్రిడ్జి వద్ద తరచుగా ట్రాఫిక్ జామ్ అవుతున్నందున దానికి గల కారణాలను తెలుసుకునేందుకు జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ సోమవారం స్వయంగా ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపు నీరు ఫ్లోటింగ్ ఎక్కువ కావడంతో వరద నీరు రైల్వే బ్రిడ్జి కింద లోతట్టుగా ఉండటం వల్ల నీరు బయటకి వెళ్లకపోవడం చేతే వరద నీరు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ కు కారణం అవుతుందని, ఈ ట్రాఫిక్ జామ్ వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వర్షపు నీరు నిలవకుండా ఎప్పటికప్పుడు వెళ్లిపోయేలా శాశ్వత చర్యలు తీసుకొని జాతీయ రహదారిపై మళ్ళీ ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత ఎన్ హెచ్ఎఐ, మున్సిపల్, రెవెన్యూ అధికారులకు సూచించారు. ఆయనతోపాటు నల్గొండ డి.ఎస్.పి శివరాంరెడ్డి, నార్కట్పల్లి సిఐ నాగరాజు, ఎస్ ఐ మామిడి రవికుమార్ లు ఉన్నారు..

## చిట్యాల పోతరాజు కుంటను పునరుద్ధరిస్తాం : ఆర్డిఓ అశోక్ రెడ్డి

చిట్యాల : (నవంబర్ 3) అక్షర కలం,

నల్లగొండ జిల్లా చిట్యాల లో జాతీయ రహదారి 65 పై రైల్వే అండర్ పాస్ వద్ద వర్షపు నీరు నిలుస్తున్న ప్రదేశాన్ని ఆర్డీవో అశోక్ రెడ్డి, ఎన్ హెచ్ ఎ ఐ అధికారులతో సోమవారం రోజున పరిశీలించారు ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి కింద నీరు నిలవడంతో గత మూడు రోజుల నుంచి జాతీయ రహదారి 65 పై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుందని అన్నారు. ఎస్ డి ఆర్ ఎఫ్, ఫైర్ , మున్సిపల్ అధికారులు సహాయక చర్యల్లో పాల్గొని మోటార్లు పెట్టి ఎప్పటికప్పుడు నీటిని బయటికి పంపిస్తున్నారని, చిట్యాల పట్టణానికి సంబంధించిన వర్షపు నీరు జాతీయ రహదారి నుంచి పోతరాజు కుంటకు వెళ్లే విధంగా గతంలో ఎన్ హెచ్ ఎ ఐ వాళ్ళు ఏర్పాటు చేశారు.అని అన్నారు. పోతరాజు కుంట ఆక్రమణకు గురి కావడం మరియు మున్సిపల్ వాళ్లు చెత్త వేయడంతో కుంట నీరు నిలువకుండా పూర్తిగా నిండిపోవడం ద్వారా రైల్వే అండర్ ప్రాస్ కింద నీరు నిలిచిపోతుంది అని అన్నారు. పోతరాజు కుంటలో ఉన్న ఆక్రమాలను తొలగించి నీరు నిలిచే విధంగా పనులను పునరుద్ధరించి శాశ్వత పరిష్కారం చేస్తాం అని, పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్ కి సమర్పించి కలెక్టర్ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, ఇంచార్జ్ తాసిల్దార్ విజయ పాల్గొన్నారు.



## ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక




చిట్యాల : (నవంబర్ 3) అక్షర కలం,

నల్గొండ జిల్లా చిట్యాల మండల ప్రైవేట్ ఎలక్ట్రిషన్స్ వర్కర్ స్ యూనియన్ సోమవారం రోజున నూతన కార్యవర్గాన్ని తాడూరి చంద్రం అధ్యక్షతన ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిలో గౌరవ అధ్యక్షుడిగా బెల్లి యాదయ్య గౌరవ సలహాదారుని గా తాడూరి చంద్రం అధ్యక్షునిగా %ాఖ% గౌస్ పాషా, , ప్రధాన కార్యదర్శిగా కడారి వెంకన్న, సహాయ కార్యదర్శిగా రాధారపు సైదులు, ఉపాధ్యక్షుడిగా గోకుల సతీష్ రెడ్డి, కోశాధికారిగా మహమ్మద్ అలీ, కార్యవర్గ సభ్యులుగా ఉయ్యాల యాదగిరి, విప్పర్తి ఏడుకొండలు ఎస్ కే భాష ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ ఎలక్ట్రిషన్ యూనియన్ సభ్యులకు కలిసికట్టుగా ఉండి తమ యొక్క హక్కులను సాధించుకుంటాం అని అసోసియేషన్ అభివృద్ధి కోసం కృషి చేస్తామని , నూతన కార్యవర్గానికి అందరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆరూరి సత్తయ్య ఖమ్మంపాటి నరసింహ ,గారు దేశపాక యాదగిరి బరా సామి లక్ష్మీనారాయణ నీలకంఠలింగ స్వామి ఉయ్యాల శివ,రాహులు ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

వలిగొండ నవంబర్ 03 అక్షరకలం:

మండల పరిధిలోని వెంకటపురంలో గల కొలువై ఉన్న శ్రీమత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా సోమవారం జరిగింది.మండల పరిధిలోని వెంకటాపురంలో గల మత్స్యగిరి లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా మాఢవీధుల్లో ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చి రంగురంగుల పూలతో అలంకరించారు. వేదమంత్రాలు,మంగళ వాయిద్యాల నడుమ స్వామి అమ్మవార్ల కళ్యాణం సముద్రాల వెంకట రమణాచార్యులు,వేద పండితులు,అర్చకులచే అంగరంగ వైభవంగా మంత్రోచ్చరణాల నడుమ ఘనంగా నిర్వహించారు.స్వామి వారి కళ్యాణానికి ఆలయ ఛైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు,ముత్యాల తలంబ్రాలను సమర్పించారు.కళ్యాణ వేదిక ముందు వేద పండితులు స్వామివారి పురాణాన్ని భక్తులకు వివరిస్తూ అగమశాస్త్ర అనుసారం కళ్యాణాన్ని పంచమకళ్యాణంగా మత్స్యశ్వరుని కళ్యాణం నిర్వహించారు.ఈ కళ్యాణ ఘట్టంలో ద్రోణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డాన్స్ ఆకడామి హైదరాబాద్ వారిచే సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు.కోలాట బృందాలు ఆటపాటలతో భక్తులను తన్మయత్వంలో ముంచేశారు.వందలాది మంది భక్తుల సమక్షంలో స్వామివారి కళ్యాణం



అంగరంగ వైభవంగా జరిగింది.అనంతరం స్వామి వారి సన్నిధిలో చౌటుప్పల్ మండలం చిన్నకొండూరు గ్రామానికి చెందిన నర్సిరెడ్డి, జైపాల్ రెడ్డి,రమాదేవి దంపతులు భక్తులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి,తహశీల్దార్ దశరథ, మార్కెట్ కమిటి ఛైర్మెన్ భుక్య భీమ నాయక్,ధర్మకర్తలు కొడితల కరుణాకర్,అరూర్ వెంకటేష్,రేఖల ప్రభాకర్,బండి రవికుమార్,గుండు జగన్మోహన్ రెడ్డి,అంబాల ఉషయ్య,ఈతాప రాములు,జక్కల కేతమ్మ,మైసొల్ల వెంకటేశం,కొమిరే బాలేశ్వర్, కందుల శ్రీను,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం సత్తిరెడ్డి, నూతి రమేష్,బోళ్ళ శ్రీనివాస్,గుర్రం లక్ష్మారెడ్డి,కంకల కిష్టయ్య,చిలుగురి సత్తిరెడ్డి,గ్రామ పెద్దలు,ఆలయ అర్చకులు,సిబ్బంది,భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మత్స్యాద్రిలో ఎంపీ చామల ప్రత్యేక పూజలు





వలిగొండ నవంబర్ 03 అక్షరకలం:

మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ పరిధిలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం జరిగిన స్వామివారి కల్యాణోత్సవంలో స్వామివారిని,భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి దేవస్థానం అర్చకులు పూర్ణకుంభంతోని ఘన స్వాగతం పలికి స్వామి వారి సన్నిదిలో అభిషేకం నిర్వహించి,వేదపండితులు ఆశీర్వచనాలు అందజేసి తీర్థప్రసాదాలతో పాటు మెమోంటో,అందజేసి ఘనంగా సన్మానించారు.అనంతరం ఎంపీ నిధుల నుండి మంజూరైన 10 లక్షల రూపాయలు నిధులతో ఘాట్ రోడ్డుకు ఇరువైపూల ఏర్పాటు చేసిన రేలింగ్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం సత్తిరెడ్డి,వాకిటి అనంతరెడ్డి,కంకల కిష్టయ్య, బత్తిని సహదేవ్,కొండూరు భాస్కర్,కాసుల వెంకన్న, ఆలయ ధర్మకర్తలు కొడితల కర్ణాకర్,వెంకటేష్,రేఖల ప్రభాకర్,ఈతాప రాములు, బండి రవికుమార్,జగన్మోహన్ రెడ్డి, ఉషయ్య,బాలేశ్వర్, కందుల శ్రీను,మైసోల్ల వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు..

## క్రిమిసంహారక మందు సేవించి వ్యక్తి మృతి



వలిగొండ నవంబర్ 03 అక్షరకలం:మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన మంగళారపు మల్లారెడ్డి క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది.స్థానిక ఎస్ఐ యుగంధర్ గౌడ్ తెలిపిన వివరాలను ప్రకారం గొల్లపల్లి గ్రామానికి చెందిన మంగళారపు మల్లారెడ్డి ఆదివారం రాత్రి తన కుటుంబ సభ్యులకు తాను ఆత్మహత్య చేసుకుంటానని,ఫోన్లో తెలియజేయడంతో కుటుంబ సభ్యులు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.వెంటనే ఆచూకీ కనుగొనేందుకు ప్రయత్నించినప్పటికీ సమాచారం లభించలేదు.కాగా ఉదయం గోకారం గ్రామం పరిధిలో మృతదేహం ఉన్నట్లు తెలియడంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా వారు గుర్తించడం జరిగిందని తెలిపారు.అనంతరం పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించి మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు తెలిపారు.

## జీవనోపాధి పెంపొందించుకోవడానికి మాత్రమే..బి రాహుల్

అక్షర కలం /భద్రాచలం

గిరిజన దర్బార్ లో స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి మాత్రమే గిరిజనులు దరఖాస్తులు చేసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగాల కొరకు దరఖాస్తులు స్వీకరించబడవని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమ వారం నాడు ఐ టి డి ఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో యూనిట్ ఆఫీసర్ల సమక్షంలో వివిధ మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకర్ రుణాలు, పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు,





మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుట కొరకు ,మరియు కిరాణా షాపులు, ఏఎన్ఎం పోస్టుల కొరకు, ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాలలో జీవనోపాధికి శిక్షణలు ఇప్పించుట కొరకు, సౌర గిరి జల విద్యుత్ ద్వారా బోరు బావులు తవ్వించుకోవడానికి అనుమతి ఇప్పించుట కొరకు గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. ములకలపల్లి మండలంకు చెందిన సునీత ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా ద్వారా రైతుబంధు రుణం ఇప్పించుట కొరకు, చర్ల మండలంకు చెందిన గిరిజన మహిళలు ఈఎంఆర్ఎస్ పాఠశాలలో డైలీ వేజ్ వర్కర్ గా ఉద్యోగాలు ఇప్పించుట కొరకు, కారేపల్లి మండలం మండలంకు చెందిన సక్కుబాయి పోడు భూముల సమస్యలు మరియు కరెంట్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, ఆళ్లపల్లి మండలం మర్కోడుకి చెందిన అనిత ఏఎన్ఎం ఉద్యోగం ఇప్పించుట కొరకు, చంద్రుగొండ మండలం టేకులపల్లి బంజారా గ్రామానికి చెందిన శివ ట్రై కార్ ఆటో రిక్షా ఇప్పించుట కొరకు, దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామానికి చెందిన ప్రభాకర్ రావు గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించుట కొరకు, టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామానికి చెందినగిరిజనులు బోరుబావుల కనెక్షన్ ఇప్పించుట కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు దరఖాస్తులు సమర్పించారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఏవో సున్నం రాంబాబు, ఏ పీ ఓ పవర్ వేణు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ,మిషన్ భగీరథ ఏ ఈ ఈ నారాయణరావు, మేనేజర్ ఆదినారాయణ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకురాలు ప్రమీల బాయి,ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి, జేడీఎం హరికృష్ణ, డి టి ఎల్ టి ఆర్ నాగేశ్వరరావు, ఇతర శాఖల సిబ్బంది మోహన్, భార్గవి, జోగారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జీఆర్పీ మరియు ఆర్పీఫ్ సంయుక్త ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ లో గంజాయి పట్టివేత

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం నవంబర్ 03. సూపరిండెంట్ ఆఫ్ రైల్వే పోలీస్ సికింద్రాబాద్, డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ రైల్వే పోలీస్ కాజీపేట వారి ఆదేశానుసారముగా ఇన్స్పెక్టర్ ఆఫ్ రైల్వే పోలీస్ ఖమ్మం ఎన్. అంజలి ఆధ్వర్యంలో, జె సురేష్ ఎస్సై జిఆర్పీ డోర్నకల్ మరియు ఆర్పీఫ్ ఖమ్మం జిఆర్పి సంయుక్త సిబ్బంది ఆధ్వర్యంలో ఖమ్మం రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం నెంబర్ టు పై జనరల్ తనిఖీలు చేయుచుండగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి దగ్గరరెండు బ్యాగ్ ల తో అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను పట్టుకొని విచారించగా రాష్ట్రంలో గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి



షోలాపూర్ లో అధిక ధరకు అమ్ముకుంటే ఎక్కువ డబ్బులు వస్తాయని ఉదేశ్యం తో ఎ విదంగానైన తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించలి మేము ఇద్దరం కలిసి మా రాష్టం అయిన ఒరిస్సా లో ఒక ఐదు గంజాయి ప్యాకెట్ లు తక్కువ ధరకు కొనుగోలు చేసి మా రెండు బ్యాగ్ లో అట్టి గంజాయి ప్యాకెట్ లను పెట్టుకొని ఆదివారం సాయంత్రం సమయం లో షోలాపూర్ వెళ్ళుట కొరకు, భునేశ్వర్ రైల్వే స్టేషన్ నందు కోణార్క్ ఎక్స్ప్రెస్ నందు ఎటువంటి ప్రయాణపు టికెట్ లేకుండా స్లీపర్ కోచ్ నందు ఎక్కి ప్రయని%శీ%చు చుండగా ఉదయం సమయం లో %ఱజ% టికెట్ ను చెక్ చేస్తూ ఉండగా మా దగ్గర టికెట్ లేనందున మాకు భయం వేసి ఖమ్మం రైల్వే స్టేషన్ లో దిగినాము, తర్వాత వచ్చే వేరే రైలుబండి ఎక్కి షోలాపూర్ వెళ్ళాలి అనే ఉద్దేశంతో ఖమ్మం రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం నెంబర్: 2 పై ఫుట్ ఓవర్ బ్రిడ్జి వద్ద వేచి ఉండగా రైల్వే పోలీస్ ఖమ్మం వారు పట్టుకున్నారు రెండు బాగ్స్ లో అందులో 10..18కేజీలు గంజాయి ,ఖరీదు %=ం% 5,15,000/- వేల రూపాయలు ,గంజాయిని పట్టుకొని అరెస్ట్ చేసి ఈరోజు రిమాండ్ కొరకు కాజీపేట రైల్వే కోర్టుకు పంపినారు.

## సబ్ కలెక్టర్ కి వినతి పత్రం

అక్షర కలం /భద్రాచలం

ఈ రోజు రాష్ట్ర బీసీ సాధన సమితి పిలుపులో భాగంగా ఈరోజు భద్రాచలంలో బిసి ఎస్సీ ఎస్టీ సంఘముల ఆధ్వర్యంలో బీసీ జేఏసీ వారు పెద్ద సంఖ్యలో పాల్గొని స్థానిక సబ్ కలెక్టర్ గారికి బీసీలకు నలభై రెండు శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ప్రభుత్వాలు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బొలిశెట్టి రంగారావు, ప్రధాన కార్యదర్శి బండారు నాగేశ్వరావు, ఉపాధ్యక్షులు అనుగోజు నరసింహ చారి, సహాయ కార్యదర్శి మేకల మల్లు బాబు యాదవ్, సహాకోశాధికారి కోపనాతి శాంతారావు, పద్మశాలి సంగంఅధ్యక్షులు అను మల్ల గంగాధర్, గాళ్ల




తెలకుల సంఘం అధ్యక్షులుకొమ్మనాపల్లి ఆదినారాయణ ,దేవాంగుల సంఘం అధ్యక్షులు ఏ కుల రామచంద్ర రావు, ఎస్సీ సంఘం నుండి ముద్దా పిచ్చయ్య, కోటా కిషోర్, బోక్క రాంబాబు, మరియు దాసరి శేఖర్, ఆదివాసి సంఘం నుండి రవ్వ భద్రమ్మ, పూనేమ్ ప్రదీప్ కుమార్, మరియు తదితర నాయకులు పాల్గొన్నారు

## అధికారులు అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించి

# సమస్యలను పరిష్కరించాలి





### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

అక్షరకలం సూర్యాపేట

కలెక్టరేట్ కార్యాలయంలో ని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజలనుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులు చాలా శాఖలలో పెండింగ్ లో ఉన్నాయని, అట్టి శాఖల యొక్క వివరాలను ప్రజావాణి గ్రూపులో చేర్చడం జరుగుతుందని, పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, చాలా శాఖలలో అధికారులు క్షేత్ర స్థాయి పర్యటనలు చేయటం లేదని , అక్టోబర్ లో క్షేత్రస్థాయి పర్యటన జరిపిన వివరాల రిపోర్టు సమర్పించాలని అన్నారు.హుజూర్నగర్ లో అక్టోబర్ 25న జరిగిన మెగా జాబ్ మేళాను విజయవంతం చేసిన జిల్లా అధికారులకు పేరు పేరున అభినందనలు తెలుపుతున్నానని జిల్లా అధికారుల కృషి ఫలితంగానే జాబ్ మేళా విజయవంతమైనదని మెగా జాబ్ మేళా విజయవంతంలో డి ఆర్ డి ఏ, ఇండస్ట్రీస్, ఆర్డీవో హుజూర్నగర్, ఆర్డీఓ కోదాడ, హుజుర్నగర్ మున్సిపాలిటీ, ఫైర్ శాఖ, జిల్లా ఆడిట్, మత్స్యశాఖ, ఫారెస్ట్, డిటిడిఓ, ఎంప్లాయిమెంట్ శాఖలను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. డిఆర్డీఏ పిడి వివి అప్పారావుకు, జిల్లా ఇండస్ట్రీస్ అధికారి సీతారాం నాయక్ కు, షెడ్యూల్ తెగల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ కు కలెక్టర్ ప్రశంస పత్రాలు అందజేశారు.ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబంధించి 19 దరఖాస్తులు,ఎంపిడిఓ లకి 4, డి పి ఓ కి 2, మిగిలిన 42 దరఖాస్తులు ఇతర శాఖలకి సంబంధించి వచ్చాయని మొత్తం 67 ధరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకి పంపించటం జరిగిందని వాటిని వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. డిఆర్ డిఎ పిడి వివి అప్పారావు,డి పి ఒ యాదగిరి, డి ఇ ఓ అశోక్, సంక్షేమ అధికారులు నరసింహారావు, శంకర్, శ్రీనివాస్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డి శ్రీనివాస్, హౌజింగ్ పీడీ సిద్ధార్థ, జిల్లా స్పోర్ట్స్ అధికారి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయ సాధనకు పోరాడుదాం... కెచ్చల రంగారెడ్డి





అక్షర కలం /భద్రాచలం

భద్రాచలం అశోక్ నగర్ కాలనీలో గల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆఫీసులో అమరవీరులకు సంతాపం తెలిపిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు. వందసంవత్సరాల భారత కమ్యూనిస్టు విప్లవోద్యమ చరిత్రలో స్వాతంత్రియ సాధన కోసం లక్షలాదిమంది ప్రజలు కార్యకర్తలు నాయకులు తమ విలువైన ప్రాణాలను త్యాగం చేశారని ఆయన అన్నారు. భూమి,భక్తి విముక్తి కోసం పోరాడారు కొన్ని ఫలితాలు సాధించుకున్నారు.. ఆ క్రమంలోనే దేశానికి స్వతంత్రం వచ్చిందని కానీ ఆఫలితాలనుదేశంలోనికొద్దిమందిగా ఉన్నపెట్టుబడిదారులు,దోపిడీదారులు స్వార్థపరులు అనుభవించడం ఇది బాధాకరమైన విషమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి డెభై ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్న దేశంలోని సమస్యలు ముఖ్యంగా రైతు ,కార్మిక , యువజన పరిష్కారం కాలేదన పేదరికం దేశంలో ధరలపెరుగుతున్నాయని ,నిరుద్యోగంపెరిగిందనిఆయనఅన్నారు.విద్య, వైద్యం, సాగు రంగా అభివృద్ధి కోసం రైతు రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఉన్నప్పటికీ వారు చేసింది ఏమీ లేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పైగాదేశంలో మతకలహాలను దూరంఅహంకారాన్ని రెచ్చగొడుతూ అధికార పబ్బాన్ని కాపాడుకుంటున్నారని ఆ ఫలితంగా దేశముఅభివృద్ధికుంటుపడుతుందని దేశ సమస్యలు ఏ ఒక్కటి కూడా పరిష్కారం కావడం కావడం లేదని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలందరూ ముఖ్యంగా యువతీ యువకులు నేడుదేశంఎదుర్కొంటున్ననిరుద్యోగాన్ని పేదరికాన్ని పారదోలడానికి ముందుకు రావాలని. సాగు రంగం సమస్యలపరిష్కారంకోసంఅమరవీరుల త్యాగాలను స్మరించుకొని ముందుకు పోవాలని పోరాడాలని ఈ దోపిడీ సమాజాన్ని తొలగించి ప్రజారాజ్యాన్ని సాధించుకోవాలని అందుకోసం మన విప్లవ వీరుల త్యాగాలు స్మరించుకుంటూ ముందుకు పోవాలని సిపిఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కెచ్చల రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముందు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు మీ ఆశయాన్ని సాధిస్తామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకురాలు కెచ్చలకల్పన అధ్యక్ష వహించారు. ఈ సభలో డివిజన్ నాయకులు సాయన్న, శివ, మహేశ్వరి ,కుమారి, కృష్ణవేణి,షకీరా,నసీమా ,పిరుదోజు,శాంతక్క,తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద ఇన్స్టిట్యూట్‌లో కొత్త టైలరింగ్ బ్యాచ్ ప్రారంభం

నిరుద్యోగ మహిళలకు ఉపాధి దిశగా నూతన అవకాశాలు ః

ఫౌండర్ డైరెక్టర్ దేవకీ వాసుదేవ రావు





అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం : నిరుద్యోగ మహిళలకు ఉపాధి మార్గం చూపించే దిశగా వివేకానంద ఇన్స్టిట్యూట్ అఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ (విహే) , ఖమ్మంలో కొత్త టైలరింగ్ నైపుణ్య శిక్షణ బ్యాచ్ ప్రారంభమైంది . ఫౌండర్ డైరెక్టర్ దేవకి వాసుదేవరావు ఆధ్వర్యంలో, సెక్రటరీ గన్నవరపు చంద్రశేఖర్ ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ శిక్షణలో 25 మంది మహిళలు పాల్గొంటున్నారు . 45 రోజులపాటు సాగే ఈ కోర్సులో ఆధునిక టైలరింగ్ పద్ధతులు , కుట్టు నైపుణ్యాలు , దుస్తుల డిజైన్ పద్ధతులు , స్వయం ఉపాధి అవకాశాలపై ప్రాక్టికల్ ట్రైనింగ్ అందించ బడుతుంది . ఈ శిక్షణ పూర్తిచేసిన మహిళలు స్వతంత్రంగా బొటిక్‌లు ప్రారంభించ గలరు లేదా గార్మెంట్స్ రంగంలో ఉద్యోగావకాశాలను పొందగలరు . సెక్రటరీ చంద్రశేఖర్ మాట్లాడుతూ 2012లో ప్రారంభమైన విహే ఇప్పటి వరకు 15 వేలు పైచిలుకు యువతకు నైపుణ్య శిక్షణ అందించి , అనేక రంగాల్లో ఉపాధి కల్పించింది. నైపుణ్య శిక్షణ ఉద్యోగానికి మాత్రమే కాకుండా , స్వయం ఉపాధి కోసం కూడా జీవనాధారంగా మార గలదు . కాబట్టి యువత , మహిళలు ఇలాంటి కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి అని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో టి. రామిరెడ్డి, చైతన్య కోషోర్ , బన్సీలాల్ , అశోక్ , శిక్షణ నిర్వాహకురాలు పాల్గొన్నారు .

## కుటుంబ కలహాలతో మహిళ హత్య

అక్షర కలం/ ఖమ్మం రూరల్:

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి ముత్తగూడెంలో ఈ రోజు ఉదయాన్నే ఓ మహిళ హత్య జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ముత్తగూడెం గ్రామానికి చెందిన మొటపోతుల వెంకన్న కుమార్తె అఖిలను అదే గ్రామానికి చెందిన గునిగంటి మహేష్ కు గత మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. గత ఏడాది నుంచి మహేష్%-%అఖిల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. పలుమార్లు పెద్దమనుషులు దగ్గర పంచాయితీ కూడా జరిగింది. దీంతో మహేష్ విడాకులకు అప్లై చేసి కోర్టు నుంచి విడాకులు



తీసుకున్నట్లు సమాచారం. ఈ రోజు వెంకన్న కొడుకు మనోజ్, బావమరిది డోర్నకల్ మండలం దేవునిసంకీస గ్రామానికి చెందిన యల్ది వెంకన్నలు కలిసి మహేష్ ఇంటికి వెళ్లారు. తన కుమార్తె అఖిలను భార్యగా అంగీకరించాలని అడగడంతో అక్కడ స్వల్ప వాగ్వాదం జరిగింది. అక్కడి నుంచి వెనుదిరిగిన వ్యక్తులు ఇంటికి వెళ్లి మెటపోతుల వెంకన్న, మహేష్, యల్ది వెంకన్నలు రెండు ద్విచక్రవాహనాలు మీద వెళ్లి కల్లు గీసే కత్తులతో మహేష్ పై దాడి చేశారు. మహేష్ కడుపులోవెనుక నుంచి కత్తితో పొడిచారు. రక్తపుమడుగులో కొట్టుకుంటున్న కుమారున్ని చూసి తల్లి నాగమణి(50) అడ్డుపోగా ఆమె పై కూడా దాడి చేయడంతో అక్కడిక్కడే మరణించింది. స్థానికులు సహాయంలో మహేష్ ను చికిత్స నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, ఎస్ హెచ్ వో సీఐ ఎం. రాజు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించి విచారణ చేపడుతున్నారు.



# ప్రత్యేక అధికారులు అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**అక్షరకలం: నల్లగొండ జిల్లా ప్రతినిధి, నవంబర్, 3**

మండల ప్రత్యేక అధికారులు మండలాలలో సుడిగాలి పర్యటనలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి చెప్పారు. ధాన్యం సేకరణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. సోమవారం ఆమె ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారులు రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, విద్యాసంస్థలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. ఇటీవల కాలంలో జిల్లాలో అక్కడక్కడ ఆడపిల్లల విషయంలో జరుగుతున్న సంఘటనలు, బాల్యవివాహాల ను దృష్టిలో ఉంచుకొని ఇకపై అలాంటివి జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, ఇందుకుగాను మండలాలలో పాఠశాలలు, విద్యాసంస్థలు సందర్శించినప్పుడు వారికి అవగాహన కల్పించాలని, ఎవరైనా ఆడపిల్లల పట్ల అత్యాచారాలకు పాల్పడినట్లయితే కఠినంగా శిక్షించబడతారన్న విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలన్నారు. ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సైతం మండలాధికారులు పర్యవేక్షించాలని అన్నారు నిర్మాణ పనులపై దృష్టి సారించి త్వరత గతిన నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓవై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఆర్డీవోలు, జిల్లా అధికారులు హాజరయ్యారు.

# ఆయిల్ ఫామ్ సాగు మంచి లాభాలు పొందవచ్చు.

## - జిల్లా ఉద్యాన శాఖ అధికారి సాయిబాబ





**అక్షర కలం - నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్, 03.**

ఆయిల్ ఫామ్ సాగు ద్వారా అధిక లాభాలు పొందవచ్చు అని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా అన్నారు. సోమవారం జాజాపూర్ రైతు వేదికలో జిల్లా కో-ఆపరేటివ్ సింగిల్ విండో చైర్మన్ సెక్రెటరీ సిబ్బంది ఆధ్వర్యంలో రైతులకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోపరేటివ్ అధికారి ప్రసాద్ డి ఏ ఓ జాన్ సుధాకర్ ఆర్టికల్చర్ అధికారులు పాల్గొన్నారు. ప్రతి మండలంలో పిఎసిఎస్ 100 ఎకరాలయం సాగు చేసి ప్రణాళిక చేసి సాధించాలని తెలిపారు ఆయిల్ ఫామ్ సాగు లాభాల గురించి సాయిబాబా మాట్లాడారు. 30 సంవత్సరాలు లక్ష్యాన్నికర ఆదాయం వచే పంట అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉద్యాన కో-ఆపరేటివ్ వెటర్నరీ శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# అవినీతిని ఉపేక్షించేది లేదు...

## - మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్....

**మెదక్, నవంబర్ 03 (అక్షర కలం):-**




సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎవరైనా అధికారులు,లేదా వాళ్ల సిబ్బంది అవినీతి మరకలను అంటించుకుంటే సహించేది లేదని, అధికారులకు అవినీతి ఆలోచన ఉంటే విరమింప చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా అధికారులను తీవ్రంగా హెచ్చరించారు. ప్రజల వద్ద నుంచి డబ్బులను తీసుకోవడం చాలా ప్రమాదం అన్నారు. అవినీతి అనేది అతిపెద్ద నేరమన్నారు. అవినీతి అనేది ఒక సర్కిల్ లాగా రోజువారీగా తిరుగుతుందని దానిని అంతమొందించకపోతే అది అందరిని ప్రభావితం చేస్తుందన్నారు. జిల్లాలోని అన్ని శాఖలపై తాను ప్రత్యేక దృష్టి సారించానని, ఎవరైనా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసిన, ఏలాంటి ఆరోపణలు ఎదుర్కొన్న వారిని ఉపేక్షించేది లేదన్నారు. వ్యక్తులు చేసే అనైతిక పనుల వల్ల వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం పోతుందని, ప్రజలకు భరోసాగా నిలువవలసిన బాధ్యత అందరి అధికారులపై ఉందన్నారు.

# అంతర్ రాష్ట్ర గంజాయి సరఫరా చేస్తున్న ముఠా అరెస్టు: - జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.

**అక్షర కలం - నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్, 03**






నారాయణపేట జిల్లా పోలీస్ ప్రత్యేక చర్యలో భాగంగా, గంజాయి సరఫరా చేస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాను అరెస్టు చేసి, 12.4 కిలోల గంజాయి, రూ.10,000 నగదు, 10 మొబైల్ ఫోన్లు, 2 మోటార్‌సైకిళ్లు స్వాధీనం చేసుకుని 10 మంది నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడించారు. కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో తేది:02-11-2025న మధ్యాహ్నం 3:00 గంటల సమయంలో కృష్ణ మండలంలోని కున్సి గ్రామ శివారులో ఎస్ఐ ఎస్ ఎం నవీద్, కృష్ణ పోలీసులు వాహనల తనిఖీల చేస్తుండగా ఈ తనిఖీల్లో రెండు బైకులపై ఐదుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని క్షుణ్ణంగా పరిశీలించగా, వారి వద్ద సంచిలో గంజాయిని అక్రమంగా నారాయణపేట జిల్లాకు రవాణా చేస్తున్నట్లు తెలిసిందని అట్టి వారిని విచారంగా కొంత సమాచారం మేరకు వెంటనే పోలీసు బృందం కృష్ణ రైల్వే స్టేషన్ వద్ద మరో ఐదుగురు వ్యక్తులను గుర్తించి అరెస్టు చేయడం జరిగిందని అట్టి విచారణలో నిందితులు మహారాష్ట్ర రాష్ట్రంలోని సోలాపూర్ మరియు కర్ణాటక రాష్ట్రంలోని యాదగిర్ జిల్లాల నుండి గంజాయిని రవాణా చేసి తెలంగాణ రాష్ట్రంలో చిన్న ప్యాకెట్లలో విక్రయిస్తున్నట్లు అంగీకరించారు.తదుపరి విచారణలో, నిందితులంతా గత రెండు సంవత్సరాలుగా అంతర్ రాష్ట్ర ముఠాగా ఏర్పడి గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు తేలిందనీ నిందితుల్లో ఒకరైన సుఫియాన్ షాకు నారాయణపేటలో గతంలో నమోదైన కేసులో ప్రమేయం ఉన్నట్లు తెలిసిందని అట్టి నిందితులను విచారించగా వారి వద్ద నుండి12.4 కిలోల గంజాయి, 2 మోటార్‌సైకిళ్లు, 10,000 వేల రూపాయల నగదు,10 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందనిఅట్టి నిందితులందరినీ న్యాయస్థానం ముందు హాజరుచేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఎస్పీ గారు తెలిపారు.

# లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

**అక్షరకలం: నల్లగొండ జిల్లా ప్రతినిధి, నవంబర్, 3**



నల్గొండ పట్టణంలో నిర్మించిన 552 డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చి స్వాధీన పరచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధనా కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ముందు ధర్నా నిర్వహించి హౌసింగ్ డిఎం రాజకుమార్, ఆర్డిఓ అశోక్ రెడ్డి లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ 2017 లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు శిధిలావస్థకు చేరుతున్నాయని వాటిని లాటరీ ద్వారా ఎంపిక చేసి పేదలకు పంపిణీ చేయాలని 2023లో సిపిఎం కలెక్టరేట్ ముందు రిలే నిరాహార దీక్షల ఫలితంగా అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి విచారణ అనంతరం మూడువేల మందిని అర్హులు గా గుర్తించారని అన్నారు. వివిధ ఫంక్షన్ హాల్లో అధికారులు ప్రజా ప్రతినిధి సమక్షంలో సీసీ కెమెరాలు నిఘాలో లాటరీ ద్వారా 552 మంది లబ్ధిదారులను గుర్తించారని లబ్ధిదారులను ఎంపిక చేశారని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా ఆగిపోయిన వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని నల్గొండ కలెక్టరేట్ ముందు ఎమ్మార్వో ఆర్డీవో పెద్ద గడియారం సెంటర్లో అనేక మార్లు ధర్నాలు నిరాహార దీక్షలు చేసిన తర్వాత మౌలిక సదుపాయాల కోసం నిధులు కేటాయించి పనులు ప్రారంభించారని అన్నారు. 552 మంది లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇచ్చి తక్షణ మరమ్మత్తుల కోసం ప్రభుత్వం ఆర్థిక సహకార అందించాలని డిమాండ్ చేశారు.

**-నెలాఖరు నాటికి ప్రొసీడింగ్ ఇస్తాం...**

పట్టణంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లైఫ్ ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఈ నెలాఖరు నాటికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 33 ద్వారా ఈ నెలాఖరు నాటికి ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇచ్చి స్వాధీన పరుస్తామని పిడి హౌసింగ్ రాజకుమార్, ఆర్డిఓ అశోక్ రెడ్డి లు తెలిపారు. డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల కలెక్టరేట్ ధర్నా శిబిరానికి వచ్చి వారి నుండి వినతిపత్రాన్ని స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 33 ద్వారా అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లన్నింటిని లబ్ధిదారులు ఎంపిక చేసి లబ్ధిదారులకు స్వాధీనపరచమని ఇచ్చిన ఆదేశాల ప్రకారం నల్గొండ పట్టణంలో 2023లో లాటరీ ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇచ్చి స్వాధీనం పరుస్తామని హామీ ఇచ్చారు. వారి వెంట పంచాయతీరాజ్ ఈఈ నల్గొండ తాసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యులు ఎండి. సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన పోరాట కమిటీ కన్వీనర్ అవుట రవీందర్, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, ఉట్కూరు మధుసూదన్ రెడ్డి, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ సభ్యులు గంజి రాజేష్, సిరాజుద్దీన్, కీసరి ప్రశాంతి, గౌసియా, విజయలక్ష్మి, రజిని, ధనమ్మ, గిరిజ, పార్వతి, లతీఫ్, జహంగీర్, పగిళ్ల శ్రీను, యాదమ్మ, అనురాధ, వెంకటమ్మ, రజాక్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత చేప పిల్లల పంపిణీకి సంసిద్ధం

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**అక్షరకలం సూర్యాపేట**

సోమవారం రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పై హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, మత్స్య శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సూర్యాపేట జిల్లాలో చేప పిల్లల పంపిణీకి రూట్ మ్యాప్ తో సహా సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో ఇదే అంశంపై సమీక్ష నిర్వహిస్తూ ఉచిత చేప పిల్లల పంపిణీలో భాగంగా చెరువులు, రిజర్వాయర్లలో చేప పిల్లలను వదిలేందుకుగాను, నియోజకవర్గాల వారీగా చేప పిల్లల స్టాకింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, ఈ కమిటీలలో గ్రామ సెక్రటరీలు, ఏ ఈ ఓ లు, ఎంపీడీవోలను భాగస్వాములను చేయాలని చెప్పారు. ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పై ప్రణాళిక రూపొందించి కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.




అంతకుముందు మత్స్య శాఖ మంత్రి ఒకటి శ్రీహరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ల తో మాట్లాడుతూ ఈ వానాకాలం జిల్లాలోని చేపల చెరువులలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ప్రారంభించుటకు రూట్ మ్యాప్ తయారు చేసుకుని సిద్ధంగా ఉండాలని, స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ప్రారంభించాలని తెలిపారు.రాష్ట్రంలోని అన్ని చెరువులలో, రిజర్వాయర్లలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం నవంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఇందుకు గాను జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇట్టి బృహత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ,ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులను, ఇరిగేషన్ అధికారులను, మత్స్య సహకార సంఘాలను, గ్రామపంచాయతీ సిబ్బందిని భాగస్వాములు చేయాలని చెప్పారు.తెలంగాణలో జీవనదులైన గోదావరి, కృష్ణ ఉన్నందున వాటి క్రింద ఉన్న రిజర్వాయర్లలో, చెరువులలో చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచాలని, మన రాష్ట్రం నుండి చేపలను ఇతర రాష్ట్రాలకు, విదేశాలకు ఎగుమతి చేసే విధంగా తెలంగాణ రాష్ట్రం చేపల ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.




జిల్లాలలో చేపల మార్కెట్లు ఏర్పాటు చేయుటకు అనుకూలమైన స్థలాన్ని గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపితే చేపల మార్కెట్లు నిర్మిస్తామని తెలిపారు. తెలంగాణలో వరి ధాన్యం అత్యధికంగా పండినట్లుగానే, చేపల ఉత్పత్తి కూడ అదేవిధంగా ఉండాలని మంత్రి కలెక్టర్లకు సూచించారు. జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ కు అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, జిల్లా మత్స్యశాఖ అధికారి బి. నాగులు, డిపిఓ యాదగిరి, జిల్లా ఇరిగేషన్ అధికారి యాదగిరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# - కోనాపూర్ గ్రామాన్ని సందర్శించిన ఎంపీ ఓ కృష్ణవేణి....

## - వివిధ దినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన అధికారి...

**కొల్చారం, నవంబర్ 03 (అక్షర కలం):-**

కోనాపూర్ గ్రామస్తులు గాడిదలు.... వాటిని మేపడానికే గ్రామానికి వచ్చా అంటూ కొల్చారం ఎంపీ ఓ కృష్ణవేణి గ్రామస్తులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన సోమవారం కొల్చారం మండలం కోనాపూర్ లో జరిగింది. గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక అధికారుల నిర్లక్ష్యం మూలంగా గ్రామంలో పారిశుద్ధ్య సమస్య తో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మూడు నెలలుగా పంచాయతీ కార్యదర్శి గ్రామానికి రావడం లేదు. గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులు పనిచేయడం లేదు.. దీంతో గ్రామంలో మురుగు కాలువలు చెత్తతో నిండుకపోయి రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తూ ఇండ్లలోకి మురుగునీరు వస్తుంది. దీంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో పారిశుద్ధ్య సమస్య ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కరించకపోవడంతో సోమవారం గ్రామస్తులు పంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. విషయం తెలిసిన ఎంపీడీవో రఫిక్ ఉనిస్తా బేగం గ్రామానికి వెళ్లి సమస్య తెలుసుకోవాలని సమస్య పరిష్కరించాలని ఎంపిఓ కృష్ణవేణి ఆదేశించారు. దీంతో గ్రామానికి ఎంపీఓ కృష్ణవేణి వచ్చేసరికి మధ్యాహ్నం రెండు గంటలు అయింది అప్పటికి పంచాయతీ కార్యాలయాన్ని సిబ్బంది కానీ పంచాయతీ సెక్రెటరీ గానీ తెరవలేదు. పంచాయతీ కార్యదర్శి మహేష్ గ్రామస్తులకు గాని అధికారులకు గాని ఫోన్లో అందుబాటులో లేడు. ఎవరికి అందుబాటులో లేని సెక్రటరీ తో ఎలా పని చేయిస్తారని గ్రామస్తులు ఎంపీ ఓను నిలదీయడంతో గ్రామస్తులపై ఎంపీ ఓ కృష్ణవేణి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తులు గాడిదలు వాటిని వేపడానికి నేను గ్రామానికి వచ్చా అని గ్రామస్తులపై



ఎంపీఓ ఆగ్రహం వ్యక్తం చేయడంతో గ్రామస్తులు ఎంపీఓపై తిరగబడ్డారు. దీంతో సంగాయిపేట తుక్కాపూర్ పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ కార్యదర్శులు కార్యదర్శులు సదాశివుడు ప్రశాంత్ లు జోక్యం చేసుకొని గ్రామస్తులను శాంతింప చేశారు. దీంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. వారం రోజుల్లో గ్రామంలో అన్ని సమస్యలు పరిష్కారమయ్యేలా చూడన ట్లు గ్రామస్తులకు అధికారులు హామీ ఇచ్చారు. అనంతరం గ్రామస్తులతో కలిసి ఎంపీఓ కృష్ణవేణి పంచాయతీ సంగయ్యపేట తుక్కాపూర్ సంగయ్యపేట తుక్కాపూర్ పంచాయతీ కార్యదర్శులు గ్రామంలో తిరిగి గ్రామంలో సమస్యలను పరిశీలించారు ఈ కార్యక్రమంలో రంగంపేట సహకార సంఘం ఉపాధ్యక్షులు మోత్కు మల్లేశం, మాజీ సర్పంచ్ రమేష్, బి ఆర్ఎస్ నాయకులు బండి ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి మల్లేశం గ్రామస్తులు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# గున్ముక్ల గ్రామంలో అంగరంగ వైభవంగా శివాలయ మరియు ధ్వజస్తంభ ప్రతిష్టపన :





**అక్షర కలం/ నారాయణపేట జిల్లా ప్రతినిధి- నవంబర్, 03.**

ధన్వాడ మండల పరిధిలోని గున్ముక్ల గ్రామంలో శివాలయ పునరనిర్మాణం లో భాగంగా శివలింగం, నంది మరియు ధ్వజస్తంభ ప్రతిష్టపన కార్యక్రమం భక్తుల సమక్షంలో వేద పండితుల మంత్రచరణ లతో ఆలయ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, శివ భక్తులు స్వామి వారి సేవలో పాల్గొన్నారు.. అదేవిదంగా కమిటీ సభ్యులు ఆలయ నిర్మాణ దాతలకు, రాజకీయ నాయకులను, శాలువాలతో సన్మానించారు.. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు బాలయ్య గౌడ్, నర్సింహా రెడ్డి, కృష్ణయ్య, నర్సిములు, పూజారి నాగార్జున, యువకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవో ను, సన్మానించిన ఎంఈఓ:



**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి:నవంబర్,03.**

ధన్వాడ : నారాయణపేట జిల్లా ధన్వాడ మండల నూతన ఎంపీడీవో గా పదవి బాధ్యతలు తీసుకున్న షేక్ అఫ్జల్ ను ఎంఈఓ గాయత్రి శాలువాతో సత్కరించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంఈఓ తో పాటు ఎంఆర్సి సిబ్బంది నీరటి రాఘవేందర్ నాయుడు, సలీం తో పాటు పలువురు పాల్గొని సత్కరించారు.

# నర్వ మండల ఎమ్మార్వో వినతి.:



**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్, 03**

బీసీల 42% రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చట్టపరంగా చేర్చాలని. బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో నర్వ ఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు అయితే వారి జీవితాలలో మెరుగైన విద్యా ఉద్యోగ మరియు రాజకీయ రంగాలలో సంపూర్ణ హక్కులు దక్కుతాయని నారాయణపేట జిల్లా జేఏసీ కన్వీనర్ బలిజ వీరేష్ అన్నారు. జేఏసీ జిల్లా నాయకులు ఈశ్వర్,ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ శివరాజ్, బీసీ నాయకులు బాలరాజ్, బజ్జన్న, రామన్ గౌడ్, మహేష్ గౌడ్, రాము, అశోక్, పరుశురాం, ఏర్పుల అంజి, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి 48 ఫిర్యాదులు

**(అక్షర కలం) నారాయణపేట జిల్లా ప్రతినిధి, నవంబర్: 03**



జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 48 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అర్జీలను అందజేశారు. స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ప్రజల నుంచి అర్జీలను సేకరించి, వారి సమస్యలను సావధానంతో విన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. శాఖల వారీగా ఆయా ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెడ్ ఎక్స్- 2025 ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి






## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట అక్షర కలం**

పట్టణంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో సోమవారం రెండు రోజులపాటు నిర్వహించే మెడ్ ఎక్స్- 2025 పేరిట నిర్వహించే ఎగ్జిబిషన్ ను జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.విద్యార్థులచే చేసిన స్టాల్స్ విక్షించారు.ఈ స్టాల్స్ లలో సి పి ఆర్ , శరీర బాగాల పని విధానం, దోమల ద్వారా వ్యాపించే రోగాల వంటి వాటిపై అవగాహన కల్పించారు.ఎగ్జిబిషన్ ద్వారా ప్రత్యక్ష వర్క్ షాప్ లు, క్లినికల్ ప్రదర్శనలు, వైద్య నిపుణలతో సంభాషణ, అత్యాధునిక ల్యాబ్ లు, మ్యూజియం సందర్శన, వైద్య విద్యార్థి జీవితం పై సీనియర్ వైద్యులు, ప్రొపెసర్లు లాంటి నిపుణుల ప్రసంగం, కెరియర్ గైడెన్స్ కు చెందిన నీట్ కు ఎలా సన్నదం అవ్వాలి, వైద్య విద్య అలాగే కెరియర్ అవకాశలపై మార్గదర్శకత్వం వంటి కార్యక్రమాలు జరుగుతాయని, ఈ ఎగ్జిబిషన్ లో 8వ తరగతి నుండి ఇంటర్ రెండవ సంవత్సరం చదివే విద్యార్థులు హాజరై పాల్గొని వాటిపై అవగాహన కల్పించుకోవాలని సూచించారు. మొదటి రోజు మేడ్ ఎక్స్- 2025 ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని 1700 మంది సందర్శించినట్టు రెండవరోజు మంగళవారం ఉదయం 9:30 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కాబట్టి యువత తరలిరావాలని కళాశాల ప్రిన్సిపల్ జయలత తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ జయలత, హాస్పటల్ సూపర్డెంట్ శ్రవణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి, జీమియా, హెచ్ ఓ డి లు బాబురావు, కృష్ణయ్య, గురు రాజ్, శ్రీకాంత్, తరుణీ, గీత, ఈశ్వరమ్మ, రాధిక, యస్వంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సెట్విన్ ఆధ్వర్యంలో వృత్తిపరమైన శిక్షణ కార్యక్రమాలు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంక్షేమ అధికారులు అవగాహన కల్పించాలని ఆదేశం

**అక్షరకలం: నల్గొండ జిల్లా ప్రతినిధి, నవంబర్, 3**





పది, ఇంటర్ చదువు తర్వాత విద్యార్థులు ఉపాధి అవకాశాలు పొందేందుకుగాను సెట్విన్ ఆధ్వర్యంలో వృత్తిపరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ కార్యక్రమాలలో భాగంగా జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్ విద్యార్థులకు మండలాల ప్రత్యేక అధికారులు, సంక్షేమ అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యేకించి మహిళలకు ఉద్దేశించి బ్యూటిఫికేషన్, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి కోర్సులు కూడా ఇందులో ఉన్నాయని తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఆమె జిల్లా అధికారులతో మాట్లాడుతూ సెట్విన్ ద్వారా కల్పించే వృత్తిపరమైన కోర్సుల శిక్షణ లో భాగంగా ఈనెల 4న నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని రామ్ నగర్ అల్పసంఖ్యాక వర్గాల రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రారంభిస్తున్నట్టు ఆమె తెలిపారు. సెట్విన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ తరగతులకు నామమాత్రపు ఫీజు చెల్లించి వలసి ఉంటుందని, ఎవరైనా ఫీజు చెల్లించలేని పరిస్థితిలో ఉన్న అతి పేద విద్యార్థులకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందిస్తామని ఆమె వెల్లడించారు. సెట్విన్ ఇచ్చే శిక్షణ కోర్సులలో భాగంగా సుమారు 26 రకాల కోర్సులు ఉన్నాయని, వాటిలో కంప్యూటర్ కోర్సులు, మహిళలకు ఉద్దేశించిన ప్రత్యేక కోర్సులు, ఎడ్యుకేషన్ కోర్సులు, టెక్నికల్ కోర్సులు ఉన్నాయని , ఇవన్నీ 3 నుండి 6 నెలల స్వల్పకాల వ్యవధి శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, వీటిలో శిక్షణ పొందడం ద్వారా 10, ఇంటర్మీడియట్ వంటి విద్య పూర్తయిన వెంటనే ఏదైనా రంగంలో ఉపాధి పొందేందుకు అవకాశం ఉంటుందని, శిక్షణ పొందిన వారికి సెట్విన్ ద్వారా సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని ఆమె వెల్లడించారు. పాఠశాల సమయం ముగిసిన తర్వాత శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ శిక్షణా కార్యక్రమాల వల్ల విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని చెప్పారు. జిల్లాలో ఉన్న రెసిడెన్షియల్ కె జి బి వి పాఠశాలల విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, చండూరు, దేవరకొండ ఆర్డిఓలు శ్రీదేవి, రమణారెడ్డి, జిల్లా అధికారులు ఉన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించండి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**అక్షరకలం: నల్లగొండ జిల్లా ప్రతినిధి, నవంబర్, 3**

ప్రజావాణిఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని చెప్పారు. దీనివలన పిర్యాదుదారులకు మేలు కలుగుతుందని, ఎంతో దూరం నుండి సమస్యల పరిష్కారానికై ఫిర్యాదుదారులు నల్లగొండ జిల్లా కేంద్రానికి వస్తారని దీన్ని దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సోమవారం మొత్తం ఫిర్యాదులు 90 రాగా, జిల్లా అధికారులకు 41 రెవిన్యూ శాఖకు 49 వచ్చాయి. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులును స్వీకరించారు.



# రాజీ మార్గం ద్వారా కేసులను త్వరగా పరిష్కరించాలి.

**- ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు.**

**అక్షర కలం - నారాయణపేట జిల్లా ప్రతినిధి,నవంబర్,03**

నవంబర్ 15న జరగనున్న ప్రత్యేక లోక్ అదాలత్లో కేసుల పరిష్కరణ కోసం న్యాయవాదులు సకరించాలి ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు.సోమవారం నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ న్యాయవాదులతో మాట్లాడు నవంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబడునని న్యాయవాదులకు ఈ సందర్భంగా తెలిపారు. పెండింగ్లో ఉన్న క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, ఎన్.ఐ. యాక్ట్ కేసులు, మ్యాట్రిమోనియల్ వివాదాలు, మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్ కేసులు, సివిల్ కేసులు మరియు బ్యాంక్ రికవరీ సూట్లకు సంబంధించి కేసులను రాజ మార్గం ద్వారా, పరిష్కారం పొందేలా చూడమని ఈ సందర్భంగా న్యాయమూర్తులకు మరియు న్యాయవాదులు అధికారులకు రాజిమార్గం ద్వారా కేసులను పరిష్కరించాలని తెలిపారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్ ను కక్షిదారులు ఉపయోగించుకునేలా తగు చర్యలు న్యాయవాదులు తీసుకోవాలన్నారు. సెప్టెంబర్ 15న ప్రత్యేక లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని ప్రధాన న్యాయమూర్తి శ్రీ బోయ శ్రీనివాసులు తెలిపారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు శ్రీ బోయ శ్రీనివాసులు, సీనియర్ సివిల్ జడ్జి మరియు సెక్రటరీ డిఎల్ఎస్ఎ శ్రీమతి వింధ్య నాయక్, శ్రీ బి. మనోజ్ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి మరియు నారాయణపేట బార్ అస్సోసికేషన్ సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955